17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 1 మే 2024 పేజీలు 14

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- కలిసికట్టుగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకుందాం : కొలన్ హన్మంత్ రెడ్డి
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో 130 డివిజన్ సూరారం సాయిబాబా నగర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. మే 2, 6, 9వ తేదీలలో జరగనున్న మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షో లను విజయవంతం చేయడం కోసం ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ శోభ రాణి, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌ను గెలిపిద్దాం

- మోడీని మరోసారి ప్రధానిని చేద్దాం
- బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి
- కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశం కోసం, ధర్మం కోసం ప్రజా సంక్షేమం కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కమలం పువ్వు గుర్తుపూ ఓటేసి గెలిపించాలని తద్వారా ప్రధాని మోడీని మరోసారి ప్రధాన మంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బిజెపి నాయకులతో కలిసి సామ రంగారెడ్డి వనస్థలిపురం హిల్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మిగతా 2లో

## జోరుగా మాధవిలత
# ఎన్నికల ప్రచారం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత మంగళవారం గోషామహల్ నియోజకవర్గం దత్తాత్రేయనగర్,మంగళ్‌హాట్ డివిజన్‌లోని కుమ్మర్‌వాడిలోని హనుమాన్ దేవాలయంవద్ద ఓపెన్ టాప్ జీప్‌మీద బస్తీల్లో ఎన్నికల పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బి.జె.పి. పార్టీ సీనియర్ నేత చంద్రమోహన్ దంపతులు ప్రత్యేకంగా కె. మాధవి లతకు ఘన స్వాగతం పలికి,మంగళహారతులు ఇచ్చి,ఆమెకు ఘన సత్కారం చేశారు. అనంతరం ఆమెతోకల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీల్లో మాధవి లతకు మహిళలు,యువకులు,పెద్దలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆమె బస్తీవాసులనుద్దేశించి మాట్లాడుతూ తాను ఎన్నికల బరిలో నిలిచినందుకు మజ్లీస్‌పార్టీ నేతల్లో భయం నెలకుందని,ఈసారి పాత బస్తీలో మజ్లీస్ పార్టీకి ఓటమి తథ్యమని,అందుకు ప్రతి ఓక్కరు మే,13వ తేదిన తమ ఓటు హక్కును పూర్తిగా సద్వినియోగం చేసుకుని కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శశికళ,,పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ అభివృద్ధి చెందాలంటే
# బీఆర్ఎస్‌ను గెలిపించాలి



ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఏం.ఈ.రెడ్డి గార్డెన్స్ నందు ప్రజ సమస్యల పరిష్కార సమితి అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే

మిగతా 2లో

# టెన్త్‌లో సత్తా చాటిన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

## విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ సత్తాను చాటారు. 9 మంది విద్యార్థులు 10 జి.పి.ఎ సాధించారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌కు చెందన ఈ అదితి, డి జశ్రితారెడ్డి, పి. ప్రణవి, ఎమ్. సాయిహర్షిత, జి. సృజన, జి. లాస్యారెడ్డి, గురాన్ష్‌సింగ్, కె. దీప్‌రెడ్డి, పి. అభిరామ్‌లు పదికి పది పాయింట్లు సాధించారని విద్యా సంస్థల చైర్మన్ ఎ. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 82 శాతం విద్యార్థులు 9 జి.పి.ఎ సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అభినందిస్తు, ఉత్తమమైన ఫలితాలను సాధించడానికి తోడ్పడిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లోటస్ ల్యాప్‌లో ప్రతి విద్యార్థి ఒక విజేత అని, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యా విధానం, అనుభవజ్ఞులైన ఆధ్యాపకుల విద్యా బోధన వల్లనే ఇంతటి ఉత్తమ ఫలితాలతో లోటస్ ల్యాప్ కీర్తి ప్రతిష్టలు నింగిగెగుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్స్ ఉషాకిరణ్, అతికా ఫాతిమా, ప్రిన్సిపాల్స్ మహాలక్ష్మి, లక్ష్మి ప్రియ, చైతన్యలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించిన వనస్థలిపురం శ్రీ చైతన్య విద్యార్థులు

- క్రమ శిక్షణతో కూడిన నాణ్యమైన విద్య శ్రీ చైతన్యకే సాధ్యం
- అత్యుత్తమ ఫలితాలు శ్రీ చైతన్య సొంతం
- శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఎ.జి.యం సతీష్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃక్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంలో శ్రీ చైతన్య ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని, అత్యుత్తమ ఫలితాలు శ్రీ చైతన్యకే సొంతమని శ్రీ చైతన్య విద్యా సంస్థల దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఎ.జి.యం సతీష్ తెలిపారు. మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య వనస్థలిపురం శాఖ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు పది మంది విద్యార్థులు 10 జి. పి. ఎ సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. విజయంలో పాల్గొన్న ఆర్. ఐ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్, డీన్ మహేష్, ఏ. ఓ మల్లేష్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ఉపాధ్యాయ బృందం విజయాన్ని సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఎంతగానో ప్రశంసించారు. విధ్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్లనే తమ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారని ఈ సందర్భంగా సతీష్ హర్షం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ చేపట్టిన పథకాలను చూసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలి: బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ మంగళవారం బేగంబజార్ డివిజన్‌లోని గౌలిగూడ మహంకాళి దేవాలయం, సన్నీ మెస్,నకాష్ గల్లీ, కొత్త బస్తీ, గ్రీన్ హోటల్,గౌలిగూడ రాంమందిర్ తదితర బస్తీల్లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్. పాలనలో మాజీ సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుచూసి,కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బి.జె.పి.,కాంగ్రెస్ పార్టీలు దాగుడుమూతలు ఆడుతున్నాయని,ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేవలం మాజీ సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో విజయదుందుభి మోగించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు





జీడిమెట్ల మేజర్ న్యూస్ : 2023-24 సంవత్సరవు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నందానగర్ కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు అందరినీ స్కూల్ యాజమాన్యం అభినందించారు. నందానగర్ కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మంగళవారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన టీ. అక్షర, యం. భరత్ సాయిలు ఇద్దరు 10 గ్రేడ్ పాయింట్లు సాధించగా, సుమంత్, సాయి సేవితలు 9.7 గ్రేట్ సాధించగా పి .సాహితీ, సిహెచ్. జస్వంత్ 9.5 గ్రేడ్ సాధించారు. అదేవిధంగా అక్షయ్ కుమార్ 9.3, పూర్ణేష్ సాయి 9.2, పి. యశ్వంత్, బి. నేహా దీపికలు 9.0 గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కేఎం ప్రతాప్ మాట్లాడుతూ మా అధ్యాపకుల కృాఎషి, విద్యార్థులు పట్టుదలతో చదవడంతో 100శాతం ఉత్తీర్ణత సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిలుకూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంచారు.

## ఎస్.ఎస్.సి ఫలితాలలో సిద్ధార్థ విద్యార్థుల విజయ దుందుభి

### తక్కువ ఫీజులు - నాణ్యమైన విద్య సిద్ధార్థ సొంతం

### సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కె. ఇంద్రారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో సిద్దార్ద విద్యా సంస్థల విద్యార్దులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ సత్తా చాటారు. సిద్దార్ద పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్దులు 10 కి 10 జి. పి.ఎ సాదించారని, జి.పి.ఎ 9,8 14 మంది విద్యార్దులు సాధించారని విద్యా సంస్థల చైర్మన్ కె. ఇంద్రారెడ్డి తెలిపారు. విద్యను వ్యాపార దృక్పదంతో కాకుండా సామాజిక సేవగా భావించి అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడం సిద్దార్ద విద్యా సంస్థలు లక్ష్యంగా పని చేస్తున్నాయని, గడిచిన నాలుగు దశాద్దాలుగా వనస్థలిపురం, బిఎన్ రెడ్డి నగర్ ప్రాంతాల ప్రజల ఆదరాభిమానులతో సిద్దార్ద విద్యా సంస్థలు తమ లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులు అభినందిస్తు, ఫలితాల సాధనకు కృషి చేసిన ఆధ్యాపక బృందం, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈటల రాజేందర్‌ను గెలిపిద్దాం

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక మందికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చిన ఘనత నరేంద్ర మోఢీదన్నారు. 4 దశాబ్దాలుగా అభివృద్ధి చేయని ప్రభుత్వాలు ప్రజలను దోచుకున్నారని ఆయన విమర్శించారు. కానీ నరేంద్ర మోఢీ దశాబ్ద కాలంలోనే ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసే విధంగా చేవారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని కాలనీ వాసులను రంగారెడ్డి కోరారు. కార్యక్రమంలో నూతి శ్రీనివాస్, బద్దం రామ్‌రెడ్డి, మధుకర్‌గౌడ్, రాజ్‌కుమార్, బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

**మొదటి పేజి తరువాయి :** కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని కోరారు .కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరి లో ఓటు హక్కు కూడా లేదు.మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలారా ఆలోచించండి.ఆగంకాకండి.ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరిని అభివృ ఎద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉంటాము అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,యస్దని,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నార్ను.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభం



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. కొంత కాలంగా నిలిచిపోయిన బోరబండ సైట్ -3లోని స్మశాన వాటిక అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా పనులను పరిశీలించిన పీజేఆర్ ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్ష్యులు వేముల యాదయ్య మాట్లాడుతూ మా సంఘం విజ్ఞప్తుల మేరకు 2021 సంవత్సరములో ప్రభుత్వం కోటి 75 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు ప్రారంభించాము. కొంత మంది తమ స్వార్ధపూరిత ఆలోచనలతో సంబంధిత అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అభివృద్ధి పనులను నిలిపివేశారు. మా సంఘానికి కావాల్సింది స్మశాన వాటిక అభివృద్ధి ఈ మేరకు లోకయుక్త కోర్టును ఆశ్రహించడంతో మాకు అనుకూలంగా తీర్పు రావడంతో పాటు అభివృద్ధి పనులకు మార్గం ఏర్పడింది. స్మశాన వాటికను అభివృద్ధి పరిచి త్వరలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి కృషి చేస్తున్నామని వేముల యాదయ్య తెలిపారు.

## గోషామహల్ నియోజకవర్గంలో

# ఇంటింటి ఎన్నికల ప్రచారం

### కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్ మంగళవారం గోషామహల్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఇంటింటికివెళ్ళి ఏన్నికల పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులనుంచి బస్తీ సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మహ్మద్ వలీఉల్లా సమీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే,ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఐదు గ్యారంటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి కేవలం మూడు నెలల్లో అమలుచేసి చూపారని ఆయన గుర్తు చేశారు. బి.జె.పి.,మజ్లీస్,బి.ఆర్.ఎస్. పార్టీల మాటలు నమ్మవద్దని,కాంగ్రెస్ పార్టీయే పాత బస్తీని అన్నింటా అభివృద్ధిపథంలోకి తీసుకెళ్ళుతుందని,అందుకు త్వరలో జరిగే లోక్‌సభ ఏన్నికల్లో హస్తం గుర్తుకే ఓటువేసి,తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ పాదయాత్రలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి : బండి రమేష్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ఉధృతం చేసింది మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ ఇప్పటివరకు నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం, పాదయాత్ర, కరపత్రాలు పంపిణీ, ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడం వంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఎలాగైనా విజయం సాధించాలనే గట్టి పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ బుధవారం పిసిసి అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డి ని సభ ఏర్పాటు చేశారు. సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం బాలనగర్ పార్టీ కార్యాలయంలో చర్చించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం 5 గంటలకు మూసాపేట నల్ల పోచమ్మ టెంపుల్ (జాతీయ రహదారి) వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి మున్సిపల్ కార్యాలయం దగ్గరలో ఉన్న చిత్తారమ్మ టెంపుల్ వరకు రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడ రేవంత్ కార్నర్ మీటింగ్ లో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు, ఎన్ ఎస్ యు ఐ, సీనియర్ నాయకులు, అభిమానులు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని బండి రమేష్ కోరారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీదే విజయమని ప్రత్యర్థి పార్టీలకు సంకేతం ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు.

## అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని చైత్యన్య నగర్ సుమిత్ర నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ నాగదేవత అమ్మవారి అష్టమ వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ , నాయి నేనీ చంద్రకాంత్ రావు, అల్లం మహేష్ , ఆలయ కమిటీ మెంబర్స్ నర్సయ్య, బాలరాజు, నర్సింహ చారి, కృాఎష్ణం రాజు, యాదగిరి, వేణు ,సత్యనారాయణ, ఉమపతి, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, బాలకృాఎష్ణ, అనిల్ కుమార్, రమేష్, శ్యామ్, లక్ష్మణ్, నరేందర్, ప్రభు, శ్రీహరి, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని కేటీఆర్ నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, సంగమేష్, అగ్రవాసు, యాదగిరి, జనార్దన్, కె.శ్రీనివాస్, కరుణాకర్, మహేష్, ఫారూఖ్, ఖలీమ్, వాలి నాగేశ్వరరావు, సత్యనారాయణ, రాజు, బాలస్వామి సాగర్, సన్యాసిరావు, రాజు, రాజ్యలక్ష్మి, వుట్టం దేవి, శ్యామల, కృాఎష్ణవేణి, సరిత, పర్వీన్, అనురాధ, పద్మావతి, నికత్ ఫాతిమా, యస్మిద్, మహముదా, రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR.**

O.S. No. 310 of 2024

Between:

01. Mr. MOHAMMED REHMATULLAH KHAN, S/o. Late. Mohammed Habeebullah Khan, aged about 52 years, Occ:- Business, resident of H.NO. 10-5-192C, Ahmed Nagar, First Lancer, Asif Nagar, Hyderabad, Telangana State 500 028. (Aadhaar No. 5252 5227 6551)
02. Mr. MOHAMMED HANNAN KHAN, S/o. Late. Mohammed Habeebullah Khan, aged about 47 years, Occ:- Business, resident of H.NO. 10-5-192C, Ahmed Nagar, First Lancer, Asif Nagar, Hyderabad, Telangana State 500 028. (Aadhaar No. 6937 9069 1218)
03. Mr. MOHAMMED MANNAN KHAN, S/o. Late. Mohammed Habeebullah Khan, aged about 46 years, Occ:- Pvt. Employee, R/o H.NO. 10-5-192C, Ahmed Nagar, First Lancer, Asif Nagar, Hyderabad, Telangana State 500 028. (Aadhaar No. 6422 4488 3759)
04. Mr. MOHAMMED RABBANI KHAN, S/o. Late. Mohammed Habeebullah Khan, aged about 43 years, Occ:- Pvt. Employee, R/o H.NO. 9-3-58/C/51, Ahmed Colony, Company Bagh, Langer House, Golconda, Hyderabad Telangana State, 500 008. (Aadhaar No. 5153 8991 9603)
05. Mr. MOHAMMED MUSTAFA KHAN, S/o. Late. Mohammed Habeebullah Khan, aged about 43 years, Occ:- Pvt. Employee, resident of H.NO. 10-5-192C, Ahmed Nagar, First Lancer, Asif Nagar, Hyderabad, Telangana State 500 028. (Aadhaar No. 9715 3237 5188)
06. Smt. RAYEES FATIMA, W/o. Mohammed Khaleel Haji, D/o. Late. Mohammed Habeebullah Khan, aged about 49 years, Occ:- Housewife, resident of H.NO. 13-6-434/A/219, Jyothi Nagar, Sardar Bagh, Karwan, Golconda, Hyderabad, Telangana State, 500 008. (Aadhaar No. 4304 4490 0130)

Plaintiff's No. 1 to 6

AND

01 The Mandal Revenue Officer, Abdullapurmet Mandal, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District. 501505
02. All Concerned ...Defendants

NOTICE

The above named Plaintiffs No. 1 to 6 have filed the above O.S. seeking to declare the Plaintiffs No. 1 to 6 as the legal heirs of Late. Mrs. Ayesha Khatoon, W/o. Late. Mohammed Habeebullah Khan who died on 19.01.2016 for the suit schedule properties (Schedule A to C)

SCHEDULE — A

All that part and parcel of Open lands bearing Plot Nos. 116 total admeasuring an extent of 200 Sq.yards or equivalent to 167.22 Sq. meters, in survey Nos. 172(P), 190(P), 191(P) & 195, situated at TARAMATIPET Village, Abdullapurmet Revenue Mandal, (Formerly under Hayathnagar Revenue Mandal), under Taramatipet Grampanchayath, Ranga Reddy District, with , in the Registration Sub-District, Pedda Amberpet and bounded by:NORTH:- Plot No. 117. SOUTH : Plot No. 115. East : Plot No. 126. West : 30' Wide Road.

SCHEDULE - B

All that part and parcel of Open lands bearing Plot Nos. 117, total admeasuring an extent of 200 Sq.yards or equivalent to 167.22 Sq. meters, in survey Nos. 172(P), 190(P), 191(P) & 195, situated at TARAMATIPET Village, Abdullapurmet Revenue Mandal, (Formerly under Hayathnagar Revenue Mandal), under Taramatipet Grampanchayath, Ranga Reddy District, with in the Registration Sub-District, Pedda Amberpet and bounded by:NORTH:- Plot No. 118. SOUTH : Plot No. 116. East : Plot No. 125. West 30' Wide Road.

SCHEDULE - C

All that part and parcel of Open lands bearing Plot Nos. 118, total admeasuring an extent of 200 Sq.yards or equivalent to 167.22 Sq. meters, in survey Nos. 172(P), 190(P), 191(P) & 195. situated at TARAMATIPET Village, Abdullapurmet Revenue Mandal, (Formerly under Hayathnagar Revenue Mandal), under Taramatipet Grampanchayath, Ranga Reddy District, with in the Registration Sub-District, Pedda Amberpet and bounded by:NORTH:- Plot No. 119. SOUTH : Plot No. 117. East : Plot No. 124. West : 30' Wide Road.

The said O.S. stands posted on 05.06.2024 at 10.30 A.M. If anybody have got any objection for grant of the above relief in favour of the said Plaintiffs No. 1 to 6 they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the law.

// BY ORDER OF THE COURT //

**RAHMAT PASHA SYED** *B.Com, LL.B,*
Advocate, Hyderabad
OFFICE ADDRESS # 12-2-458/8. 1st Floor, Near Amba Theatre, Mehdipatnam, Hyderabad-500028, T.S, Ph:96420 66661

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కో ఆర్డినేటర్ బండ్రు శోభ రాణిలతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కృాఎషి చేయాలని సూచించారు.

## చేతి గుర్తుకు ఓటేద్దాం - సునితమ్మను గెలిపించుకుందాం బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సునీత మహేందర్‌రెడ్డి కూతురు మనీషారెడ్డితో కలిసి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, గాయత్రిబ్యాంక్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహంచారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, కాలనీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి కో ఆప్షన్ మెంబర్ షాలిని, రాంబాబుగౌడ్, లక్ష్మీపతి,ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, చిరుమర్తి శేఖర్, కొంగరి మహేష్, కృష్ణ, సంతోష్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, సరస్వతి, పద్మ, అమృత, తరుపతి, బిక్షపతి, లక్ష్మయ్య, ఆనంద్, యాదగిరిచారి, పండరి, పవన్‌గౌడ్, స్వప్న, మధువాణి, అరుణ, సత్య, అంజమ్మ, మాధవి, శైలజ, కవిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**

**O.S. No. 165 OF 2024**

**Between:**

**1) S. Anuradha,** W/o Late.S.Visweswara Rao ( Sambaraju), Aged 84 years, Occ: Household.R/o: 16-11-16/2/A, Saleem Nagar Colony, / Sripuram Colony Malakpet, Hyderabad.36. T.S.

**2) Sarojinidevi** W/o B.Vamana Rao, ( D/o Late. S.Visweswara Rao ), Aged about 63 years, Occ: House hold.R/o: 16-11-16/2/A,Saleem Nagar Colony/ Sripuram Colony, Malakpet, Hyderabad.36. T.S.

**3) Sambaraju Ramesh Babu,** S/o Late. S.Visweswara Rao, Aged about 61 years, Occ:Retd Bank Employee,2-2-47/1, Plot No.137, Rd.No.9, SBH Nagole, Arunodaya Nagar Nagole,R.R.District.

**4) Sambaraju Suresh Babu,** S/o. Late Sambaraju Visweswara Rao, Aged about 60 years, Occ: Private Employee, R/o:16-11-16/2/A/B,Saleem nagar colony, Sripuram Colony, Malakpet, Hyderabad. 36. T.S.

**5) S.Vijayasri,** W/o Vangipurapu Srinivas Murthy ( D/o Late.S.Visweswara Rao), A/a 55 years, Occ: House hold. R/o:13-1 -1250, Seetaram bagh, Hyderabad. 500006. T.S.

**6) Sambaraju Rajashree,** W/o Moguluri Venkata Ramana Murthy, ( D/o Late. S.Visweswara Rao ), Aged about 51 years, Occ: Household, R/o:12-11-1276, Boudha Nagar, Warasiguda, Secunderabad.500061. T.S. ...Plaintiffs

**AND**

**1) All Concerned**

**2) The Tahasildhar,** Saidabad, Hyderabad. ... Defendants

Whereas the above named Plaintiffs filed the Suit for Declaration of Legal heir to the estate of deceased Late. S.Visweswara Rao ( Sambaraju ) in respect of the schedule property Plot No.185 in Sy.No.13/2, Admeasuring 266.66 Sq.Yards forming part of premises in adjoining to the house No. 16-11-16/2/A, 16/2/A/A and 16/2/A/B, Situated at Saleem Nagar Colony Nagar Colony, Malakpet, Hyderabad 36 T.S. The Hon'ble Court issued notice to defendants take notice that the above said case was posted on **11th June 2024** at 10-30 A.M. for your appearance. Your are hereby called upon to appear before this Hon'ble Court on the above said date. In person or through Advocate, failing which the case will be heard and decided as exparte against you.

**//BY ORDER OF THE HON'BLE COURT//**

**Sd/- B.BASAWRAJ,** Advocate,
16-11-16/1/2/A, Sripuram Colony,
Malakpet, Hyd- 36 T.S. **P.No.9247218150**



కూకట్ పల్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణ రావు ఆదేశాల మేరకు ఫతే నగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ, పైప్ లైన్ రోడ్, ఆల్విన్ సొసైటీ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ మల్కాజ్గిరి పార్లమెంట్ బలపరిచిన రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు.



కాప్రా,మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ , శాంతినగర్ కాలనీలలో మంగళవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటే సహించం

## సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గౌంటి కుమార్ చౌదరి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం లేదా ఉమ్మడి రాజధాని అవుతుందని పేర్కొనడం కేటీఆర్ అవగాహన రాయిత్యానికి నిదర్శనమని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గౌంటి కుమార్ చౌదరి మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాదును రెండు తెలుగు రాష్ట్రాలకు రాజధాని చేస్తే సహించేది లేదని తెలిపారు. మోడీ, అమిత్ షా తాము మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తీసివేస్తామనడం, బడుగు బలహీన వర్గాల పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనమని వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు కాలాక... ఆకులు పట్టుకున్నట్టుగా ,బస్సు యాత్రతో మళ్లీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని చెప్పారు. తాను అధికారంలో ఉన్నప్పుడు రజాకారుల లాగా ప్రజలను వేధింపులకు గురిచేసిన సంగతి ప్రజలు ఇంకా మరిచిపోలేదని స్పష్టం చేశారు. ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన కేసిఆర్ గెలిచేవి తెలంగాణలో శూన్యమని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో కిషన్ రెడ్డి గతంలో గెలిచిన, చేసిన అభివృఎద్ధి శూన్యమని అన్నారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తిని ప్రజలు ఎన్నుకునే అవకాశం లేదని నొక్కి చెప్పారు. కనుక రానున్న ఎన్నికల్లో కిషన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలువునిచ్చారు. ప్రజా నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించేందుకు తమ పార్టీ తరపున ప్రచారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తూ ప్రాణాలను దేశం కోసం పణంగా పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి జాతీయ స్థాయిలో తాము మద్దతు తెలువుతున్నామని గౌంటి కుమార్ చౌదరి ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ ఓటర్లను చైతన్యం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బ్రహ్మయ్య, చిట్టిబాబు, సత్యనారాయణ, లక్ష్మి, శివకుమారి ,మనీ ,యోగి, అర్జున్ ,రామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శోధనకు అంతర్జాతీయ సహకారం

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో కొరియా రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గంగరాజు

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : ఔత్సాహిక ఆధ్యాసకులు తమ పరిశోధనలను కొనసాగించడానికి అంతర్జాతీయంగా సహకారం లభిస్తోందని. దక్షిణ కొరియాలోని చుంగ్ అంగ్ విశ్వవిద్యాలయంలోని యానిమల్ బయోటెక్నాలజీ, బీఈటీ పరిశోధనా కేంద్రం రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గంగరాజు గెడ్డ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'బయోమెడికల్ అప్లికేషన్ల కోసం కార్బన్ 'డాట్స్ వర్తమాన పురోగతి' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతర్జాతీయంగా పరిశోధనలను ప్రోత్సహించడా నికి దక్షిణ కొరియా అపారంగా నిధులను వెచ్చిస్తోందని, అందుకోసం స్వదేశంలో మంజూరు చేస్తున్న నిధులను కొంతమేర తగ్గించినట్టు డాక్టర్ గంగరాజు తెలిపారు. అనే కాకుండా ఆసియా ప్రాజెక్టులు,ముఖ్యంగా సులేసియా, ఇండోనేసియా ,లెవాన్ల నుంచి కూడా చాలా పరిశోధనా ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. విదేశీ నిశ్వవిద్యాలయాలతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, పరిశోధన ప్రాజెక్టులను పొందడానికి ఉన్నదే పరిశోధన పత్రాల ప్రచురణం ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. సూక్ష్మ పదార్థాం బయోమెడికల్ అప్లికేషన్ల గురించి ఆయన ప్రసంగిస్తూ, కార్బన్ డాట్స్, వాటి వినియోగం, డ్రగ్స్ లోడింగ్, డెలివరీ మెకానిజమ్స్ వంటి వాటిని డాక్టర్ గంగరాజు వివరించారు. అలాగే కార్బన్ చుక్కల చికిత్సా లక్షణాలు, సంశ్లేషణ పరిస్థితుల ఎంపికపై ఆధారపడి ఉంటాయన్నారు. ఔషధ మొక్కల నుంచి ఉత్పన్నమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను గుర్తించడం, వాటి చికిత్సా



సామర్థ్యాన్ని అన్వేసించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. తొలుత, ఫార్మసీ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, ఆహూతులకు పరిచయం చేశారు. వారు సంధించిన పలు ప్రశ్నలకు డాక్టర్ గంగరాజు జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.

# కాసానిని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్కు కానుకగా ఇస్తాం

## కాసానికి మద్దతుగా మియాపూర్ డివిజన్లో ఎమ్మెల్యే గాంధీ ప్రచారం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు ప్రతి ఒక నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్కు మద్దతుగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, పలు కాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి బీఆర్ఎస్ పార్టీ కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుదిబండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ ప్రజలను కోరారు. ఈ



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# గుట్టుగా గేమింగ్ అడ్డా నిర్వహిస్తున్న లేడీ డాన్

## 9 మందిని అరెస్టు చేసిన పోలీసులు



రాయదుర్గం,మేజర్ న్యూస్ : ఈజీ మనీకి అలవాటుపడిన ఓ కేలేడీ డాన్.. ఏకంగా ఇంట్లోనే జూదం దుకాణం ఓపెన్ చేసింది. వ్యాపారస్తులను టార్గెట్ చేసి వారిని గేమింగ్లోకి దింపుతోంది. పక్కా సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన మాధవి అనే మహిళ బడా వ్యాపారులకు వల వేసి వారిని గేమింగ్ (మూడు ముక్కలాట)లోకి దింపుతోంది. రాయదుర్గం పీఎస్ పరిధిలోని ఖాజాగూడలోని అట్లాంటిక్స్ అపార్ట్మెంట్లో గుట్టుగా గేమింగ్ స్థావరాన్ని ఏర్పాటు చేసింది.గత కొంత కాలంగా అక్రమంగా గేమింగ్ నిర్వహిస్తోంది. హైదరాబాద్లోని వివిధ ప్రాంతాల నుంచి పంటర్స్ను పిలిపించి పెద్దఎత్తున గేమింగ్ నిర్వహిస్తోంది. ప్రతి ఆటకు రూ 1000 చొప్పున ఆర్గనైజర్ ఫీజును వసూలు చేస్తుంది. ఇలా రోజులో సుమారు 100 పైగా గేములు నిర్వహించి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదిస్తోంది. వారికి ఇంట్లోనే మద్యం కూడా సరఫరా చేస్తూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతోంది.ఇటీవలే కొంతమంది బడాబాబులు గేమింగ్లో రూ.లక్షలు నష్టపోయారు. దీంతో సమాచారం అందుకున్న టాస్క్ఫోర్స్ పోలీసులు ఖాజాగూడలోని గేమింగ్ స్థావరంపై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.62 వేల నగదు, 11 సెలఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు రాయదుర్గం పోలీసులు 9 మందిని అరెస్ట్ చేసి వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

## పట్నం సునీత మహేందర్రెడ్డిని గెలిపించి పార్లమెంట్కు పంపుదాం

### అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్యాదవ్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డిని గెలిపించి పార్లమెంట్కు పంపాలని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్యాదవ్ అన్నారు. లొకసభ ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్రెడ్డికి మద్దతుగా మంగళవారం కార్పోరేషన్లోని 15,28వ డివిజన్లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...10 ఏళ్లు బీఆర్ఎస్ పాలనలో ప్రజల సొమ్మును దొచుకున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదలను దోచుకున్నా బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలను అందివ్వలేని బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మోసపూరిత మాటలతో ప్రజలను మాయ చేయడానికి వస్తున్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు ఓటు అనే ఆయుదంతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జవహర్ నగర్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోక మురికి కూపంలా మారిందన్నారు. మన కార్పోరేషన్ ప్రజల సమస్యలు లేకుండా మరింత అభివృద్ధి జరగాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీతను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్గౌడ్, సినియర్ నాయకులు మందుల రజిత, సుగుణ, లత, భాగ్య, అనసూయ, సునీత, బూడిద వెంకటేష్, రమేష్చారి, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రాజుయాదవ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది : ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

**- కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించి కానుకగా ఇద్దాం - జవహర్‌నగర్‌కార్పోరేషన్‌లో ఎన్నికల ప్రచారంలో డిప్యూటి మేయర్**



జవహర్ నగర్, మేజర్ న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించి కానుక గా ఇవ్వాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. లోకసభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా జవహర్‌నగర్‌లోని 8, 23వ డివిజన్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదలకు న్యాయం జరగాలంటే చెయ్యి గుర్తుకు ఓటు వేయ్యాలని ప్రజలకు సూచించారు. దేశం కోసం అనేక త్యాగాలు చేసిన నెహ్రూ కుటుంబాన్ని ప్రజలందరూ గుర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ





అధికారంలో ఉందని, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని తెలియజేశారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు భారతి, వసంత, మౌనికరెడ్డి, రజిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన ఎనిమిది మంది కౌన్సిలర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చేవెళ్ల నియోజకవర్గంలో భారీ షాక్ తగిలింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎనిమిది మంది కార్పొరేటర్లు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ కు చెందిన 12వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, 31వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు, 44వ డివిజన్ కార్పొరేటర్ జ్యోతి కిషోర్, 2వ డివిజన్ కార్పొరేటర్ గౌరీ శంకర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహా, 36వ డివిజన్ కార్పొరేటర్ మల్లేష్ ముదిరాజ్, 28వ డివిజన్ కార్పొరేటర్ అరుణా ప్రభాకర్ రెడ్డి, కొ ఆప్షన్ మెంబర్ ఎల్లమ్మ భారతీయ జనతా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమన్నారు. నరేంద్ర మోదీని మరోసారి దేశ ప్రధానిని కాకుండా ఎవ్వరూ ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ విజన్, మోదీ నాయకత్వానికి ఆకర్షితులైన చాలా మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గుడ్ బై చెప్పి బీజేపీలో చేరుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎనిమిది మంది కార్పొరేటర్ల చేరికతో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఖాతాలో చేరుతుందని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో మీర్ పేట్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని.. మన కొత్త పాలక వర్గం రాగానే కేంద్రం నుంచి వచ్చే ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసుకుందామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డప్పు దరువులతో ధూంధాంగా ఎన్నికల ప్రచారం...

**బిఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే వివేకానంద**



గాజులరమారం మేజర్ న్యూస్ : గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనే జరిగిందని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీ గెలిపించుకుంటేనే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 125 – గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండ, నరసింహ బస్తి, రావి నారాయణరెడ్డి నగర్, కట్ట మైసమ్మ బస్తి, దేవేందర్ నగర్ లలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకపక్క హైదరాబాద్ శివారులోని బస్తీలల్లో, కాలనీలలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పిస్తూ, మరోపక్క సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వము ఏర్పాటు అయిన మొదటి నెలలోనే దాదావు 46 లక్షల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లను ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేటికీ ఏ ఒక్కరికి 15 రూపాయలు వేసిన పాపానా పోలేదన్నారు. ఇటువంటి నాయకుల వల్ల తెలంగాణ ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని కేంద్రంతో కొట్లాడి మన నిధులను మనము తెచ్చుకుంటేనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మన నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఫాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నాయకులు శివ ముదిరాజ్, అజయ్ ప్రసాద్, చెట్ల వెంకటేష్, లక్ష్మణ్, తారా సింగ్, హుస్సేన్, షాకీర్, సంధ్యారెడ్డి, సమ్మయ్య యాదవ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, చిన్న చౌదరి, నారాయణ, విటల్, నరసింహ, బాబీ చౌదరి, జునైద్, చందు ముదిరాజ్, మామి, నవీన్, దుర్గా, ఊర్మిళ, షమీమ్, షాదీదా బేగం, ప్రసాద్, శేఖర్, రాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ అభివృద్ధి సీఎం బాధ్యత : కొండల్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో అభిమానం తో పాటు అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందని ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ మాధవరం శరినిటీ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరైనారు. ఈ సమావేశంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో తాను ప్రతి ఇంటికి తిరిగి రేవంత్ రెడ్డికి ఓటు వేయాలని కోరడం జరిగిందని ఆ తదుపరి లింగోజిగూడ బై ఎలక్షన్లలో ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో తమ కుటుంబానికి అభిమానులు చుట్టాలు చాలామంది ఉన్నారని వారందరి ఆశీర్వాదంతోనే రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచి నేడు ముఖ్యమంత్రిగా అయ్యాడని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలపై ఉన్న గౌరవంతో మల్కాజిగిరిలో పట్నం సునీత రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి ఆమె గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలోరాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,సీనియర్ నాయకులు ముద్దగొని రామ్మోహన్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మాధవరం శరినిటీ అధ్యక్షులు శశి వర్ధన్ రెడ్డి, ధనుంజయ, మోహనమ్మ ,చిలుక మస్తుదన్ రెడ్డి,మెరుగు రమేష్ రెడ్డి ,శశిధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గోపాల్ ,శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, శ్రీనాథ్, నరేందర్, వెంకట్ రెడ్డి, సుధీర్ రెడ్డి,శివ గౌడ్,ఆర్మీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వచ్చింది...కష్టాలు తెచ్చింది

**కరెంటు కోతలతో.. నీటి ఇబ్బందులతో ప్రజలు అల్లాడిపోతున్నారు : కార్పొరేటర్ సత్యనారాయణ**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం 129 – సూరారం డివిజన్ శివాలయ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్ లు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరువు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కరెంట్ కోతలు, నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో డిల్లి పార్టీలను నమ్మవద్దని ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనియర్ నాయకులు మధు మోహన్, మహేశ్వర రెడ్డి, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, ముకుంద రావు, కిరణ్ కుమార్ , డేవిడ్, పవణ్, గోపాల్ నాయక్, ప్రసాద్ నాయక్, ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు శైనజ్ బేగం, తారా భాయ్, రాధా, చిట్టి, కవిత లావణ్య, ధనలక్ష్మి, సుభద్ర, భాగ్యా, రాణి, లతా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి గెలవాలి : కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు 130 సుభాష్ నగర్ డివిజన్ మరాఠీ బస్తీ నందు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలను గెలిపించడం ద్వారా సుభిక్షంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా మాచారన్నారు. ప్రజా సంక్షేమాలు అట్టకెక్కాయని తిరిగి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంగ, నాయకురాలు అమృఎత, వరలక్ష్మి, జ్యోతి, లక్ష్మి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

### మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం : చున్నుపాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృాఎద్ధి , సంక్షేమం సాధ్యమవుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్ను పాషా అన్నారు. మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం మూసాపేట్ లో చున్ను పాషా ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. బిజెపి టిఆర్ఎస్ ఒకటేనని ఆ పార్టీలు ఎన్ని కుతంత్రాలు చేసినా మల్కాజిగిరిలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యపడుతుందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, నరసింహ యాదవ్, సంతోష్, వెంకటేష్ యాదవ్, శ్రీను, శేఖర్, నయీమ్, సచిన్, జాకీర్ ,పాషా, టింకు, షకీల్, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బిఆర్ఎస్‌ను గెలిపిస్తుంది : కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృాఎద్ధి పథకాలే బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయని బాలాజీ నగర్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు అన్నారు. మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ విజయమే ధ్యేయంగా.. బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు బాలాజీనగర్ లోని ఎల్.ఐ.జి ఏం.ఐ.జి కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక వ్యక్తి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా దృాఎక్పథంతో ఎన్నో కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అని అన్నారు. వారు బిఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్లో తన గళాన్ని బలంగా వినిపించే వారిగా ఉంటారని తెలిపారు. లక్ష్మారెడ్డి కి ఓటు వేసి విజయం చేకూర్చాలని డివిజన్ ప్రజలను ఆమె కోరారు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో... స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కృాఎషితో కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్ డివిజన్ కు నిధులు కొరత రాకుండా అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారని అన్నారు. అందుకనే రాగిడి లక్ష్మారెడ్డికి డివిజన్ నుండి అఖండ మెజారిటీ ఇద్దామని పిలువునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు , డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , కార్యదర్శి వెంకటేష్ చౌదరి , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద , డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి , సీనియర్ నాయకురాలు సావిత్రి, సీనియర్ నాయకులు వెంకట్రావు , పవన్ కుమార్,సుభాష్ గౌడ్, ఏట్టయ్య ,రవీందర్ రెడ్డి, నరసింహారావు, వెంకటేశ్వరరావు, రమణ, లక్ష్మణ్, శంకరయ్య, రమేష్ గౌడ్, జస్వంత్, ఆరోగ్య రెడ్డి, సురేష్ గౌడ్, కొండల్ రెడ్డి, ములుగు మధు, కిషన్, సుధీర్, పృాఎథ్వీరాజ్, మల్లారెడ్డి, నవీన్ గౌడ్, గోపి, జూకంటి శ్రీకాంత్, సిద్దు, నరసింహ, సులోచన, అనిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో డా.రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం : కార్పొరేటర్ పూజిత గౌడ్





హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆమె చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డికి మద్దతుగా డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తాయి : అరుణ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృాఎద్ధి పనులు.. ప్రజా సంక్షేమ పథకాలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇంచార్జి అరుణ్ కుమార్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇంచార్జ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 513, 514,515,516,519 బూతులలో ఓటర్ల ను కలసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని మళ్లీ ప్రధానమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. 9 ఏళ్ల కాలంలో దేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరోసారి బిజెపికి ఓట్లు వేయాలని కోరారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రసాద్, హరిబాబు కార్తీక్ , అజయ్ బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గౌలికార్ ఆశిష్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవి లత ను ఓటు వేసి గెలిపించాలని సైదాబాద్ డివిజన్ బూత్ నెంబర్ 12లో గౌలికర్ ఆశిష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆశిష్ ఇంటింటికి వెళ్లి బిజెపి కి ఓటు వేసి గెలిపిస్తే వచ్చే సంక్షేమ పథకాలు మరియు అభివృాఎద్ధి పనులను గురించి వివరించారు.మే 13న ప్రతి ఒక్కరూ బిజెపి కి ఓటు వేసి హైదరాబాద్ ను భాగ్యనగర్ గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంధ్య రాణి సైదాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు, నీరజ, సీత మహాల్క్ష్మి, దివాకర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సంతోష్ నగర్ డివిజన్‌లో హైదరాబాద్ ఎంఐఎం పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ ప్రచారం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాఖుత్ పుర నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సంతోష్ నగర్ డివిజన్ లో హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.డివిజన్ ప్రజలందరికీ ఎంఐఎం పార్టీ ని గెలిపిస్తే వచ్చే సంక్షేమ పథకాలు మరియు అభివృాఎద్ధి పనుల గురించి ఒకటి ఒకటిగా వివరించారు.ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎంఐఎం పార్టీని గెలిపించాల్సిందిగా కోరారు...

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్..మల్కాజిగిరి పార్లమెంటు భారత రాష్ట్ర పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ లోని పరిమళ నగర్, పల్లె ఎన్క్లేవ్, పల్లె ప్యారడైజ్, మార్కండేయ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కసాం మహిపాల్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, యాదగిరి, రమా తులసి, మురళి పంతులు, శోబా రాణి, గోలి శ్రీను, చిన్నారావు, కుమార స్వామి, పద్మ, బేతాళ బాలరాజు, గిరి, యాకయ్య, కుమార్ స్వామి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నవ జాత శిశు మరణాలు తగ్గించాలి

- ప్రతి వెయ్యి జననాలకు ఇరవై మరణాలు
- విరించి హాస్పిటల్ డాక్టర్ వన్నాల రాజు





హైదరాబాద్, మేజర్ న్యూస్ :నవ జాత శిశు మరణాలను తగ్గించాల్సిన అవసరం ఉందని విరించి హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ వన్నాల రాజు తెలిపారు. బంజారా హిల్స్‌లో ఉన్న విరించి హాస్పిటల్లో నర్సింగ్ సిబ్బంది కోసం నియోనాటల్ రిససిటేషన్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వుట్టిన వెంటనే ఆక్సిజన్ లేకపోవడం వల్ల (హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్‌సెఫలోపతి – హెచ్‌ఐఈ) మెదడు దెబ్బ తింటుందన్నారు. ఇది సాధారణం అయినప్పటికీ, నివారించవచ్చన్నారు. భారతదేశంలో ప్రస్తుతం నవ జాత శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు సుమారు 20 మరణాలు ఉన్నాయన్నారు. హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్సెఫలోపతి (హెచ్‌ఐఈ) వంటి పరిస్థితులు కారణంగా శిశువు వుట్టిన వెంటనే ఊపిరి పీల్చుకోలేక పోవటం వల్ల నియోనాటల్ మరణాలకు దోహదం చేస్తుందన్నారు. దేశంలో ప్రతి వెయ్యి సజీవ జననాలకు 1.5 మంది పిల్లలు హెచ్‌ఐఈ ద్వారా ప్రభావితం అవుతున్నారని చెప్పారు.

నవ జాత శిశువుల సంరక్షణకు నర్సింగ్ సిబ్బందికి జ్ఞానంతో పాటు సాంకేతికతను సమకూర్చాల్సి ఉందన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా, నవ జాత శిశు మరణాలను తగ్గించడానికి వుట్టిన క్షణంలో అందించాల్సిన సంరక్షణ నాణ్యతను మెరుగు పరచడానికి జ్ఞానం, నైవుణ్యాలను వ్యాప్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ శిక్షణలో అనేక అంశాలను కవర్ చేశామన్నారు. శ్వాస, హృదయ నాళ స్థిరీకరణ సమర్థవంతమైన నిర్వహణ కూడా ఉన్నాయన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా నర్సింగ్ సిబ్బంది లైఫ్ సేవింగ్ టెక్నిక్‌లను ప్రాక్టీస్ చేయాల్సి ఉందన్నారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా సిబ్బంది శిక్షణలో కొత్త ప్రమాణాలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ వర్క్ షాప్ నియోనాటల్ కేర్‌ను అభివృద్ధి చేయడంలో రోగుల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో విరించి హాస్పిటల్స్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. విరించి హాస్పిటల్స్ మెడికల్ ఎక్సలెన్స్, ఎడ్యుకేషనల్ సాధికారతలో అగ్రగామిగా ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ ఆసుపత్రుల నుంచి యాభై మంది నర్సింగ్ నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ గుగ్గిలం, కిమ్స్ కడిల్స్; డాక్టర్ వద్ది వంశీ కృష్ణ, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ పాల్గొన్నారు.

## రాన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్ల సందడి

- అభిమానులతో ముచ్చట్లు - స్టోర్‌లో షాపింగ్ చేసిన క్రికెటర్లు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : సన్ రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన స్టార్ క్రికెటర్లు కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఉన్న ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'రాన్' లో మంగళవారం సందడి చేశారు. సన్ రైజర్స్ హైదరాబాద్ రాన్ కు అధికారిక భాగస్వామి. స్టార్ క్రికెటర్లు హైన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీష్ కుమార్ రెడ్డి, జయదేవ్ ఉనద్కట్, టీ నటరాజన్‌లు అభిమానులతో ఆత్మీయంగా మాట్లాడారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఎంతో ఉత్సాహంగా సమాధానాలు చెప్పారు. అనంతరం క్రికెటర్లు షాపింగ్ చేశారు. తమకు కావాల్సిన దుస్తులు తీసుకున్నారు. క్రికెటర్లు షాపింగ్ కు విచ్చేశారని తెలియడంతో క్రికెట్ అభిమానులతో ఆ ప్రాంతం సందడిగా మారింది. అభిమానులతో రాన్ కిక్కిరిసిపోయింది. తమ అభిమాన క్రికెటర్లను చూసి వులకించిపోయారు. సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. రాన్ లో లేటెస్ట్ కలెక్షన్లు స్టోర్ కు విచ్చేసిన వారిని ఎంతగానో ఆకర్షించాయి.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కొరకు వారి కుమారుడు కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ అని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు.సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయ లేరని అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్ దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని అన్నారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని...గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన యాదయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై నిన్న రాత్ర తుది శ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి యాదయ్య భౌతికాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి , నీలం సంతోష్ లతో కలిసి అంత్యక్రియలకు ఆర్థికస్థాయాన్ని అందించారు.

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వాక్ విత్ వాకర్స్ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతి నగర్ అంబెడ్ చెరువు లేక్, నిజాంపేట్ ఎన్టీఆర్ పార్క్ లో వాక్ విత్ వాకర్స్ కార్యక్రమం చేపట్టారు. వాకర్స్ కు ఉన్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలిపి, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ అందరి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని దీన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి : జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : చేవెళ్ల లో రంజిత్ రెడ్డి గెలువుతోనే చేవెళ్ల నలుమూలల అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో 124 డివిజన్ ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ కాలనీ కి చెందిన స్వరూపా, ఎల్లమ్మబండ నుండి మైనారిటీ యువ నాయకులు షఫీ బషీర్ తో పాటు సహచర మహిళలు, యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, సమ్మారెడ్డి, సయ్యద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చిసిన్ క్యాప్సూల్స్‌కు ఏఎన్డీఏ ఆమోదం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :యూరిక్ యాసిడ్ మూలంగా వచ్చే రకరకాల్ కండిషన్స్ ను గౌట్ వ్యాధి అంటారు. దీని ద్వారా పెద్దలలో వచ్చే మంటలు, నొప్పిని తగ్గించేందుకు ఉపయోగించే 'కొల్చిసిన్' క్యాప్సూల్స్ ను గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ అభివృద్ధి చేసింది. ఈ క్యాప్సూల్స్ కు యూఎస్ ఫుడ్, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ ఎఫ్డీఏ) ఏఎన్డీఏ ఆమోదం తెలిపింది. ఈ క్యాప్సూల్స్ 0.6 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ (ఆర్ఎల్డీ), మిటిగేర్ క్యాప్సూల్స్ 0.6 ఎంజీ హిక్మా ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్స్ ఎల్ఎల్సీ (హిక్మా)కి బయో ఈక్వివలెంట్, చికిత్సాపరంగా సమానం. గ్రాన్యూల్స్ ఇప్పుడు యూఎస్ ఎఫ్డీఏ నుంచి మొత్తం 64 ఏఎన్డీఏ ఆమోదాలు కలిగి ఉంది. వీటిలో 63 తుది ఆమోదాలు, ఒకటి తాత్కాలిక ఆమోదాన్ని కలిగి ఉంది. ఎంఏటీ ఫిబ్రవరి 2024, ఐక్యూవీఐఏ/ఐఎంఎస్ హెల్త్ ప్రకారం.. కోల్చిసిన్ క్యాప్సూల్స్ ప్రస్తుత వార్షిక యూఎస్ మార్కెట్ సుమారు 55 మిలియన్ల డాలర్లుగా ఉంది. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైవుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది.

# జవహర్‌నగర్‌లో ప్రత్యేక బలగాల కవాతు

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమచారాన్ని అందించండి
- శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి : ఎస్‌హెచ్‌ఓ గాజుల నాగరాజు, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీనివాస్




జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: లోకసభ ఎన్నికల నేపథ్యంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. మంగళవారం జవహర్‌నగర్‌లో సిబ్బంది మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ గాజుల నాగరాజు, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో పోలీసులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి సంతోష్‌నగర్ మార్వడిలైన్ , శ్రీమహంకాళి ఆలయం , శ్రీరాంనగర్ కాలనీ, కొళ్లఫారం బస్టాప్, మార్కెట్ గల్లి మీదుగా వికలాంగుల కాలని వరకు కవాతు సాగింది. ఈసందర్భంగా ఎస్‌హెచ్‌ఓ గాజుల నాగరాజు, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఆర్‌పిఎఫ్, పోలీస్ సిబ్బందితో పలుప్రాంతాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడైన అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్తానికులు పోలీసులకు సమచారాన్ని అందించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఎండి ఇద్రీస్ ఆలీ, అనీల్ కుమార్ యాదవ్, అనీల్‌రెడ్డి, రావులకొల్లు లక్ష్మన్, వేణు మాధవ్, ఏఎస్‌ఐలు నారయణగౌడ్, వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతోనే వర్గీకరణ

**కమలం పువ్వు గుర్తు కే మాదిగలంతా ఓటేయాలి: మందకృష్ణ మాదిగ**



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని హరిత రిసార్ట్స్ లో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా మీడియా సమావేశం నిర్వహించిన జాతీయ అధ్యక్షులు మందకృాఎష్ణ మాదిగ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను కాంగ్రెస్ మోసం చేసింది చరిత్ర సాక్ష్యం... బీఆర్ఎస్ మోసం చేసింది చరిత్ర సాక్ష్యం... కానీ మాదిగలను అక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ, మాదిగలు కాంగ్రెస్ లో ఉన్న... బీఆర్ఎస్‌లో ఉన్న ఏ పార్టీలో ఉన్న కమలం వువ్వు గుర్తు పై ఓటేయాలని ఆయన కోరారు.కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితేనే వర్గీకరణ సాధిస్తాం అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ఓటేసి గెలిపించాలని కోరిన మంద కృష్ణ మాదిగ. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి పాల్గొన్నారు.

# ప్రచారాన్ని విస్తృతం చేసిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృాఎత ప్రచారం చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువును కాంక్షిస్తూ వారికి మద్దతుగా మంగళవారం ఉదయం శ్రీరామ్ కుంట, కోలన్ నారాయణ రెడ్డి కాలనీ పార్క్ లో ప్రచారం నిర్వహించి, పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి , ఆవుల జగదీష్ యాదవ్, కుమార్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, శ్రీనివాసరావు, అశోక్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం ఫాసిస్ట్ ధోరణిలో ముందుకు సాగుతుంది



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశం పాస్టిస్ ధోరణిలో పోతుందని, మైనారిటీలను బూచిగా చూపించి... కేవలం ఒక వర్గాన్ని ఓట్లు అడుగుతున్నారని.. సేవ్ ఇండియా- సేవ్ డెమోక్రసీ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ ఫ్రంట్ పిలువు నిచ్చింది. లేని పక్షంలో దేశ భవిష్యత్తు గాఢాంధకారం అవుతుందని హెచ్చరించారు. ప్రజలకు సమానత్వం ఉండదని ఫ్రంట్ ప్రతినిధులు ఆరోపించారు. మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రంట్ ఛైర్మన్ సనాఉల్లాఖాన్, వివిధ సంఘాల ప్రతినిధులు సలీం ఆలీ, ఎస్.ఎస్. తన్వీర్, హైముద్దీన్ షకీల్, సలీంభాషా, వెంకటదాస్ తదితరులు మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ళ కాలంలో దేశంలో ప్రజాస్వామ్యం కరువైందని, మైనార్టిలకు నిధులు విడుదల చేయడం లేదని, రాజ్యాంగం అమలు జరగడం లేదని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు పిలువునిచ్చారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఇండియా కూటమిని గెలిపిస్తే దేశంలో ప్రజాస్వామ్యం అమలు కొనసాగు తుందని.. అందుకే కూటమికి మద్దతు ఇస్తున్నామని వారు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : సీఎన్.రెడ్డి

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. రాష్ట్రంలో నెలకొన్న మౌలిక సదుపాయల సమస్యల పరిష్కారానికి అలాగే రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అనివార్యం అని ఆ పార్టీ నాయకులు, రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ప్రజలకు సూచించారు. రాబోవు పార్టమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో సీఎన్.రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేయడంతో పాటు అవసరమైన కార్యచరణ ప్రారంభించిందని తెలియజేస్తు రాబోవు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా బరిలో దిగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 6వ వార్డులో నివేదితకు ఘన స్వాగతం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారానికి జనం ఘనస్వాగతం పలికారు. మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత క్యాంపెయిన్ చేశారు. ఆనంద్ నగర్, భవానీ నగర్, లక్ష్మికాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని నివేదిత కోరారు. ఒకే ఏడాదిలో తండ్రిని, చెల్లిని కోల్పోయిన తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జనమంతా నివేదితకు సంపూర్ణ మద్దతు పలికారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్‌ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో కోట్లు ఖర్చుపెట్టి ఓడించారు

## లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు రేవంత్ రెడ్డిని గుండెల్లో పెట్టుకొని ఢిల్లీకి పంపించారు : శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఉండకుండా కొడంగల్ లో కోట్లాది రూపాయలతో కేసీఆర్ ఓడిస్తే, లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ప్రజలు, కుత్బుల్లాపూర్ ప్రజలు రేవంత్ రెడ్డిని గుండెల్లో పెట్టుకొని, ఢిల్లీకి పంపించారని శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్కాజ్ గిరి ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డిని ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అడ్డుపడిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికలయ్యాక మిగతా హామీలను కూడ అమలు చేస్తారాని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావ్ లు 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రశ్నించే హక్కు కేటీఆర్, హరీష్ రావ్ లకు లేదని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే సునీతమ్మను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలుస్తుందని, మల్కాజ్ గిరి, కొడంగల్ రెండు ప్రాంతాలు సీఎం రేవంత్ రెడ్డికి రెండు కళ్ళు అని, అయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిన నిలుస్తుందని అన్నారు.

త్వరలోనే కుత్బుల్లాపూర్ లో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం..

కుత్బుల్లాపూర్ లో త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించబోతారని తెలిపారు. ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిద్దామని, మే 2,6,9 తేదీల్లో సునీతా మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని, రోడ్ షోని కాంగ్రెస్ శ్రేణులంతా జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ శోభారాణి, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో వనస్థలిపురం భాష్యం విద్యార్థుల ప్రభంజనం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం భాష్యం విద్యార్ధులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన విద్యార్ధులు వందకు వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలలో 38 మంది విద్యార్ధులు 10 జి.పి.ఎ సాధించి సత్తా చాటారు. 9.8 23 మంది విద్యార్ధులు, 9,7 22 మంది విద్యార్ధులు, 9,5 19 మంది విద్యార్ధులు, 9 పాయింట్‌కు పైగా 176 మంది విద్యార్ధులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని భాష్యం జడ్.ఇ.ఓ అంకమరావు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులను జడ్.ఇ.ఓ అంకమరావు, ప్రిన్సిపాల్ ఎ. సుజాత, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ హేమ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమ శిక్షణతో కూడిన నాణ్యమైన విద్య భాష్యం సొంతమన్నారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా భాష్యంలో విద్యా బోధన సాగుతుందన్నారు.

# హెల్వెటికా ఐవేర్ బొటిక్‌లో సమ్మర్ 2024 కలెక్షన్‌ను ఆవిష్కరించిన కారెరా బ్రాండ్ అంబాసిడర్ ప్యాట్ కమిన్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్: సఫిలో గ్రూప్లోని ఇటాలియన్ లైఫ్స్టైల్, స్పోర్ట్స్ ఐవేర్ బ్రాండ్ కారెరా బ్రాండ్ అంబాసిడర్ ప్యాట్ కమిన్స్తో కలిసి తన 2024 సమ్మర్ కలెక్షన్ను అధికారికంగా ప్రారంభించింది. ఆస్ట్రేలియా క్రికెట్ కెప్టెన్, ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ కెప్టెన్ అయిన కమిన్స్ హైదరాబాద్ నగరంలో భారతదేశవు అతిపెద్ద లగ్జరీ ఐవేర్ బొటిక్ హెల్వెటికా ఐవేర్ బొటిక్ ప్రారంభోత్సవంలో తాజా ఐవేర్ సేకరణను ఆవిష్కరించారు. లగ్జరీకి నిదర్శనంగా నిలిచిన హెల్వెటికా ఐవేర్ బొటిక్ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక బ్రాండ్లను ప్రదర్శిస్తుంది. వీటిలో కారెరా, పోలరాయిడ్, ఫాసిల్, మార్క్ జాకబ్స్, హ్యూగో బాస్, డేవిడ్ బెక్హామ్, డిస్క్వేర్డ్ 2, మోషినో, హవాయానాస్, కేట్ స్పేడ్, అండర్ ఆర్మర్ ఉన్నాయి. ఖచ్చితమైన కంటి పరీక్ష కోసం జర్మనీలోని జీస్ నుంచి తాజా, వినూత్న కంటి పరీక్ష పరికరాలు కూడా ఈ బొటిక్లో ఉన్నాయి.

కారెరా వారి సమ్మర్ కలెక్షన్ 2024 సీజన్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. తాజా ఫ్యాషన్ పోకడల నుంచి ప్రేరణ పొందిన యూత్ఫుల్, బోల్డ్, స్పోర్టీ డిజైన్లను అందిస్తుంది. ఈ సేకరణ డిజైనింగ్ హద్దులన్నింటినీ దాటుతుంది. పురుషులు, మహిళలకు అసమాన విలక్షణతను అందిస్తుంది.

కారెరా వారి స్పష్టమైన సి లోగో నుంచి ప్రేరణ పొందిన ఫ్లాగ్ కలెక్షన్, బ్రాండ్ వారి సాహసోపేత మైన వ్యక్తీకరణకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇందులో అత్యంత విభిన్నమైన సన్గ్లాస్లు, ఫ్రేములు ఉన్నాయి. ఇవన్నీ స్టైల్ స్టేట్మెంట్కు ప్రతీకలు. ఈ సిగ్నేచర్ కలెక్షన్లో అత్యాధునిక ఇటాలియన్ డిజైన్లు ఉన్నాయి. ఇవి అత్యంత తేలికగా ఉంటూ అద్భుతమైన సౌకర్యాన్ని అందిస్తూనే కళాత్మకతను ప్రదర్శిస్తాయి. యాక్టివ్ సన్ గ్లాసెస్ లైన్ పరిపూర్ణ ఫిట్, తేలికపాటి నిర్మాణంపై దృష్టి పెడుతుంది, చురుకైన జీవనశైలి ఉన్న వ్యక్తులకు సేవలు అందిస్తుంది. ఈ సందర్భం గా పాట్ కమిన్స్ మాట్లాడుతూ,కరేరా ప్రయాణం లో భాగమైనందు కు... సృజనాత్మకత, శైలి, నాణ్యతను కలిగి ఉన్న బ్రాండ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు నాకు ఎంతో థ్రిల్లింగ్ గా ఉంది. సమ్మర్ కలెక్షన్ నిజంగా కరేరా వారి ఆత్మ సారాన్ని సంగ్రహిస్తుంది. ప్రతి ఒక్కరూ దానిని అనుభవించే వరకు నేను వేచి ఉండలేను అన్నారు. సఫిలో గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అశుతోష్ వైద్య మాట్లాడుతూ, ప్యాట్ కమిన్స్ మా బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా సమ్మర్ కలెక్షన్ ఆవిష్కరణలో ఆయన ఉండటం సృజనాత్మకత, శైలి పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. హెల్వెటికా ఐవేర్ బొటిక్ తో మా భాగస్వామ్యం భారత మార్కెట్ లో మా ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది. విజయవంతమైన సహకారం కోసం మేము ఎదురుచూస్తున్నామని తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి ఐడిఏ ఫేస్-2 లో ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ లో ఉదయం మార్నింగ్ వాకర్స్ ని కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఓట్లు వేసి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి నాదం, రైల్వే బోర్డు సభ్యులు , బిజెపి అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్ , ఎస్సీ మోర్చా ప్రచార కన్వీనర్ కొమ్ము నరసింహారావు నాయకులు సహదేవ్ గౌడ్ యువమోర్చా డివిజన్ అధ్యక్షులు వరగంధం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెడీ టూ డ్రింక్ పానీయం గ్లూకాన్‌డి యాక్టివర్స్‌ను అందుబాటులోకి తెచ్చిన జైడస్ వెల్‌నెస్




హైదరాబాద్, మేజర్ న్యూస్: సైన్స్ ఆధారిత ఎఫ్ఎంసీజీ కంపెనీ జైడస్ వెల్నెస్, గ్లూకాన్ పైలట్ లాంచ్తో ఎలక్ట్రోలైట్ ఎనర్జీ రెడీ-టు-డ్రింక్ (ఆర్టిడి) పానీయాల విభాగంలో తన ఐకానిక్ బ్రాండ్ గ్లూకాన్-డి ఆక్టివేటర్లను విస్తరించనున్నట్లు ప్రకటించింది. వినియోగదారుల తీవ్రమైన వేగవంతమైన జీవనశైలి ప్రయాణాల వల్ల రెడీ టూ డ్రింక్ (ఆర్టీడీ) పానీలయాలకు డిమాండ్ పెరుగుతోంది. భారతదేశ ఎఫ్ఎంసీజీ సెక్టార్లో, ఆర్టీడీ ఎలక్ట్రోలైట్ పానీయాల పరిశ్రమ వేగంగా ఎదుగుతోంది. ప్రస్తుతం దీని మార్కెట్ విలువ రూ. 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాలలో ఇదీ ఒకటి. దక్షిణ భారతదేశం నుంచి అమ్మకాలు భారీగా ఉన్నాయి. దేశవ్యాప్త అమ్మకాలలో దాదావు 50 శాతం దక్షిణాది నుంచే ఉంది. ఎనర్జీ రంగంలో బ్రాండ్ గణనీయమైన మార్కెట్ ఈక్విటీ ద్వారా, కంపెనీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో గ్లూకాన్-డి యాక్టివర్ల ఆవిష్కరణను మొదలుపెట్టింది. మూడు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు - సోడియం, పొటాషియం క్లోరైడ్ - విటమిన్లు సీ, బీ3, బీ5, బీ6తో సమృద్ధిగా ఉన్న గ్లూకాన్-డి యాక్టివర్లు ఎలక్ట్రో స్మార్ట్ ఫార్ములాతో తయారయ్యాయి. ఇవి శరీరాన్ని పటిష్టంగా చేయడానికి, తిరిగి శక్తినివ్వడానికి, ఉల్లాసంగా మార్చడానికి సాయపడతాయి. జైడస్ వెల్నెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తరుణ్ అరోరా ఈ ప్రొడక్ట్ లాంచ్ గురించి మాట్లాడుతూ, రాబోయే 3-5 సంవత్సరాల్లో మా అమ్మకాలను రెట్టింపు చేయాలని మేము ప్లాన్ చేస్తున్నందున, వినియోగదారులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ప్రపంచవ్యాప్తంగా మా వెల్నెస్ ఆఫర్లను వేగంగా విస్తరిస్తున్నాము. గ్లూకాన్-డి యాక్టివర్ల పైలట్ ప్రారంభం గ్లూకాన్-డికి స్పష్టమైన మార్గం. ఇది దశాబ్దాలుగా 'ఎనర్జీ ఆఫ్ ఇండియా'కి పర్యాయపదంగా మారింది. ఇది కేటగిరీ లీడర్గానూ ఎదిగింది. దీనివల్ల వినియోగదారులు తక్షణ శక్తి అవసరాన్ని మెరుగ్గా అర్థం చేసుకుంటారు. ఆర్డీలో మా నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ప్రయాణంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే పానీయాన్ని అందించడానికి ప్రత్యేకంగా మాకు స్థానం కల్పిస్తుంది. అని ఆయన చెప్పారు.

# బిజెపితోనే రైతు సంక్షేమం : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీతోనే దేశంలోని రైతులందరికీ సంక్షేమం దక్కుతుందన్నారు ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్ల పట్టణంలోని కేబీఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన బిజెపి కిసాన్ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. రైతులందరినీ ధనవంతులను చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలు చేపట్టారన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కృషి సించాయ్ యోజన, ఫసల్ బీమా యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఆ పథకాలను తెలంగాణ రైతాంగానికి అందకుండా కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించిన ఏకైక నాయకుడు మోడీ. ఈయన పథకం ద్వారా రైతుల తమ పంటలను దేశంలో ఎక్కడి కైనా విక్రయించే అవకాశం దక్కించిన ఘనత భారతీయ జనతా పార్టీదినని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. మరోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయడం కోసం దేశంలోని రైతులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల ప్రాంతంలోనూ రైతుల సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని,చేవెళ్లను మిల్లెట్స్ హబ్ గా తీర్చిదిద్దుతానని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని రైతు నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన లయోలా విద్యార్థులు

## అభినందించిన లయోలా చైర్మన్ రంగినేని వెంకట్‌రావు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం లయోలా మాంటిస్సోరి హై స్కూల్ విద్యార్ధులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన అబ్దుల్ సాహిర్‌ఆర్మాన్, సాయి రిదిర, యుష్తికాగౌడ్‌లు 10 జి.పి.ఎ సాధించగా, పాఠశాలలో మొత్తం విద్యార్ధులు 116 మంది పరీక్షకు హాజరు కాగా నూటికి నూరు శాతం విద్యార్ధులు ఉత్తీర్ణులయ్యారని పాఠశాల మేనేజ్‌మెంట్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులను విద్యా సంస్థల చైర్మన్ రంగినేని వెంకట్‌రావు అభినందించారు. విద్యా రంగంలో విశిష్ట అనుభవంతో మారుతున్ని విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్ధులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించడంలో లయోలా విద్యా సంస్థ అగ్రస్థానంలో ఉంటుందని ఈ సందర్భంగా లయోలా వెంకట్‌రావు తెలిపారు. అనుభవజ్ఞులైన ఆధ్యాపక బృందంతో క్రమ శిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం లయోలా సొంతమన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఆధ్యాపక బృందంతో పాటు విద్యార్ధుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా వెంకట్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈటల గెలుపు తథ్యం

- మూడోసారి మోడీయే ప్రధాని
- తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడం ఖాయం
- తెలంగాణ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది
- మల్కాజిగిరి బిజెపి మైనార్టీ సెల్ ఎన్నికల కన్వీనర్ శేఖ్ షాజహాన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపొందడం ఖాయమని మల్కాజ్ గిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ షాజహాన్ అన్నారు. మంగళవారం ఈటెల రాజేందర్ నిరంతరం గెలువును చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడని, ప్రపంచంలో అన్ని దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని భారత దేశ సర్వతో ముఖాభివృఎద్ధికి కృఎషి చేయడానికి చేస్తున్న మోడీ కృఎషి ఎంతో గొప్పదన్నారు. ప్రత్యేకించి మైనార్టీ మహిళలు ఎదుర్కొంటున్న త్రివుల్ తలాక్ బిల్లు లాంటి ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకోవడంతో ముస్లిం మహిళలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృఎద్ధికి సైతం ఎన్డీఏ ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వేస్టేషన్ లో ఆధునీకరణ, ఆసుపత్రుల నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు మంజూరు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి మైనార్టీ సెల్ కన్వీనర్ షేఖ్ షాజహాన్, బిజెపి కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాధవరం కాంతారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అర్బన్ కో కన్వీనర్ ఏంజాల పద్మయ్య, మెదక్ పార్లమెంటు బిజెపి ఎన్నికల ఇంచార్జ్ దొంతి శిల్పారెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు ప్రీతం రెడ్డి, బందా విశ్వేశ్వరరావు, సురేందర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్‌లో దానం నాగేందర్ పాదయాత్ర



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: మంగళవారం ఉదయం ఏడు గంటలకు సనత్‌నగర్‌లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ పాద యాత్ర ఏడు గుడులు సెంటర్ నుండి ప్రారంభించారు. వివిధ కాలనీలలో సుమారు మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి కోటా నీలిమ, ప్రముఖ కంటి వైద్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రవీందర్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకుడు అజ్జు భాయ్, కార్య కర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు. పాద యాత్రలో దానం నాగేందర్ మాట్లాడుతూ సనత్ నగర్‌లో నన్ను మంచి మెజారిటీతో దీవిస్తే, సికింద్రాబాద్ ఎంపీగా ఢిల్లీలో అడుగు పెడతానని చెప్పారు. అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ నగరం లో మాస్ ఇమేజ్ ఉన్న లీడర్ దానం నాగేందర్ అన్న, భారీ మెజారిటీతో విజయం సాధించి మన సనత్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు.

## హీరో నవీన్ చంద్రకు ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం

హైదరాబాద్,మేజర్ న్యూస్: యువ హీరో, ఇంపాక్ట్ స్టార్ నవీన్ చంద్రకు ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కింది. ఈ ఏడాది నిర్వహించే దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ లో నవీన్ చంద్ర ఉత్తమ నటుడి పురస్కారం అందుకున్నారు . గత ఏడాది విడుదలైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రం మంత్ ఆఫ్ మధు సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఆ చిత్రంలో ఆయన అద్భుతమైన నటనకు ఈ పురస్కారం లభించింది. సినిమా పరిశ్రమలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంతో ప్రత్యేకత ఉంటుందో అందరికీ తెలుసు. అంతటి గొప్ప అవార్డు ఆయనకు లభించడం అంటే నవీన్ చంద్రకు సినిమా పట్ల, ఆయన నటన పట్ల ఉన్న అంకితభావం ఎలాంటిదో అర్థం అవుతుంది. భారతీయ చిత్ర పరిశ్రమకు పితామహుడుగా చెప్పుకోదగిన దాదాసాహెబ్ ఫాల్కే పుట్టినరోజు ఏప్రిల్ 30వ తేదీన ఈ పురస్కారాలను అందిస్తారు. ఈ పురస్కారాల కోసం దేశవ్యాప్తంగా అనేకమంది కళాకారులు పోటీ పడుతూ ఉంటారు.మనదేశంలో ప్రతి ఏడాది విడుదలయ్యే చిత్రాలు, వివిధ విభాగాలలో పోటీపడుతాయి. అందులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి నిర్వాహకులు ఈ పురస్కారాలను అందిస్తారు. 2024 సంవత్సరానికి ఉత్తమ నటుడిగా నవీన్ చంద్రకు ఈ అవార్డు దక్కడం విశేషం అనే చెప్పాలి. ఇంపాక్ట్ స్టార్ నవీన్ చంద్ర ఇప్పటి వరకు అనేక తెలుగు, తమిళ్, హిందీ చిత్రాలలో నటించారు. ఆయన హీరోగా 2011లో అందాల రాక్షసి సినిమా




ద్వారా పరిచయం అయ్యారు. ఆ తరువాత వరుసగా మంచి సబ్జెక్ట్ ఉన్న కథలను ఎంచుకొని తెలుగు చిత్ర పరిశ్రమలో నవీన్ చంద్ర తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన గేమ్ ఛేంజర్ వంటి పాన్ ఇండియా చిత్రంతో పాటు అనేక చిత్రాల్లో నటిస్తున్నారు. తాజాగా ఆయన నటించిన ఇన్స్పెక్టర్ రుషి వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో సంచలనం సృఎష్టిస్తోంది.

## పదవ తరగతి ఫలితాల్లో పంచశీల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసా పేట లోని పంచశీల స్కూల్ లో విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించారు. నక్క శిరీష 10 జిపిఏ సాధించారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ర్ష్మి 9.7 జిపిఏ, రేవతి పతి 9.5 జిపిఏ, వినిత 9.5, సాత్విక్ 9.3, శిరీష, చిన్ను, హంసిక లు 9.3 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. పేరుకే ప్రైవేట్ పాఠశాల కానీ తక్కువ ఫీజుతో విద్యను అందిస్తున్నాం అని, పేద విద్యార్థులు 9.0 జిపిఏ కి పైగా 15 మంది విద్యార్థులు సాధించారని అభినందించారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ ఆదిత్యకు సంచలన ఫలితాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం హిల్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్దులు సంచలన విజయాలు సాధించారు. పాఠశాలకు చెందిన నూటికి నూరు శాతం విద్యార్దులు ఉత్తీర్ణులయ్యారు. సుగాత్రిచింతలపల్లి, వర్ణిక పేరెపల్లి, వర్షిని సామ లు 10 కి 10 జి.పి.ఎ సాధించారని విద్యా సంస్థ చైర్మన్ కె.ఎస్.వి సుధాకర్ తెలిపారు. చరణ్, శాన్వి, రిషిత, సాయి, సహస్రలు 9,8 జి.పి.ఎ సాధించారని, మొత్తం 29 మంది విద్యార్దులు 9. ఆ పైన జి.పి.ఎ సాధించి తమ సత్తా చాటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ విద్యార్దులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన పాఠశాల ఆధ్యాపక బృందం, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా శ్రీ ఆదిత్యలో క్రమ శిక్షణతోకూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనుభవజ్ఞులైన ఆధ్యాపక బృందం ప్రతి విద్యార్దిని ప్రతిభావంతులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా విద్యా బోధన సాగుతుందన్నారు.

## తెలంగాణ ఎస్ఎస్సీ-2024 ఫలితాలలో భాష్యం విజయభేరి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ ఎస్ఎస్సి 2024 ఫలితాలలో భాష్యం విద్యార్థినీ, విద్యార్థులు తమ సత్తా చాటారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో 264 మంది భాష్యం విద్యార్థులు జిపిఎ 10/10 సాధించి చరిత్ర సృఎష్టించారని సంస్థ డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. జీపిఎ 9.8 ఆపైగా 502, 9.7 ఆపైగా 717, జిపిఎ 9.5 ఆ పైగా 905, 9కి పైగా 1492 మంది విద్యార్థులతో పాటు మొత్తం 11,201 'ఏ' గ్రేడ్లు కైవసం చేసుకున్నారు. మ్యాథ్స్ 'ఎ' గ్రేడ్లు 1556, సైన్స్ 'ఏ' గ్రేడ్లు 1920 వంటి ఫలితాలతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారనీ అయన వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ భాష్యం జోనల్ హెడ్ బి. అంకమ్మరావు మాట్లాడుతూ తెలంగాణ ఎస్ఎస్సి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు రికార్డు సృఎష్టించారన్నారు. విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల కృఎషి ఫలితంగానే ఇలాంటి అద్భుత విజయాలు సాధించడం జరిగిందన్నారు. విద్యా విధానంలో సమగ్ర ప్రణాళికలతో భాష్యం జైత్రయాత్ర ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృఎష్ణ, డైరెక్టర్ భాష్యం హనుమంతరావులు అభినందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ సీఈఓ చైతన్య, జెడ్ఓలు శిరీష, మార్కండేయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం బీసీలందరూ సంఘటితం కావాలి

### ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: దశాబ్దాలు గడుస్తున్న బీసీల కు రాజ్యాధికారం తగ్గడం లేదని బీసీ లందరూ కులాలకతీతంగా సంఘటితమైనప్పుడే నిజమైన రాజ్యాధికారం దక్కుతుందని ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు భూపాల్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రధాన పార్టీలు బీసీలను వంచిస్తూ వస్తున్నాయని, రాజ్యాధికారం విషయంలో తమవారికి ఏమాత్రం ప్రాధాన్యత నివ్వడం లేదని అవేదన వ్యక్తం చేసారు.బీసీ లకు రాజ్యాధికారం పొందే విషయంలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ తరవున సికింద్రాబాద్ నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్నానని తనకు అందరు సంపూర్ణమద్దతు తెలపాలని , బీసీల హక్కుల కోసం తాను పోరాటం చేస్తానని ఆయన హామీనీ ఇచ్చారు.

# ఎండాకాలంలో పెంపుడు జంతువుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలి



## నారాయణగూడ వెటర్నరీ హాస్పిటల్ సూపరిండెంట్ డా. ప్రవీణ్ కుమార్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మండుతున్న ఎండలకు మనుషులు ఇబ్బంది పడినట్టే, పెంపుడు జంతువులు కూడా ఇబ్బంది పడుతుంటాయని నారాయణగూడ వెటర్నరీ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మనుషులకు , జంతువులకు ఉన్న తేడాను గుర్తిస్తే ..... వాటిని రక్షించుకోవడం సులభమని పేర్కొన్నారు. మంగళవారం వారు హాస్పిటల్ లో మాట్లాడుతూ... మనుషులలో ఎండ ,వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు రక్షణగా చెమట ఉపయోగ పడుతుందని అన్నారు. కానీ జంతువులలో ఈ విధానం ఉండదని ,అవి కేవలం దేహంలోని ఉష్ణోగ్రతను సమతుల్యం చేసేందుకు నోటిని తెరిచి లాలాజలాన్ని శ్రమిస్తూ ఉపశమనం పొందుతాయనే విషయంను గుర్తించాలన్నారు. జంతువులకు నిత్యం వాటర్ అందుబాటులో ఉంచడంతో పాటు, మనుషుల వలె ఎలక్ట్రోలైట్స్, ఓ ఆర్ ఎస్ లాంటివి వాటర్ లో కలిపి తాగిస్తూ ఉండాలని చెప్పారు. ఈ ఎండాకాలంలో జంతు ప్రేమికులు తమ పెంపుడు జంతువులను తమతో పాటు వాహనాల్లో బయటకు తీసుక పోకుండా ఉండడం మంచిదని సలహా ఇచ్చారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక, ఈ సమయాల్లో పెంపుడు జంతువులను బయట తిప్పకూడదని చెప్పారు. పెంపుడు జంతువులకు ఎండ దెబ్బ తగిలితే కళ్ళు ఎర్రగా మారడం ,డల్ గా ఉండటం ,దేహంలో ఉష్ణోగ్రత పెరగడం లాంటి లక్షణాలను గుర్తించవచ్చు. ఈ సమయంలో తడి గుడ్డతో జంతు దేహాన్ని తడపాలి.. దీనివల్ల దేహం చల్లబడి పెరిగిన టెంపరేచర్ అదుపులోకి వస్తుందని అన్నారు. ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో పెంపుడు జంతువులు ఉదయం వేళలో ఆహారము తినవని, సాయంకాలవు వేళల్లో మాత్రమే ఆహారాన్ని తీసుకుంటాయని... ఈ విషయంలో ఆందోళన పడవద్దని పేర్కొన్నారు. ఈ కాలంలో జంతువులకు చల్లగా ఉండే పదార్థాలు, లిక్విడ్ ఫుడ్స్, పెడిగ్రీ లాంటి పదార్థాలను అయితే నీటిలో లేదా మజ్జిగలో నానబెట్టి మెత్తగా చేసి పెట్టాలని చెప్పారు. ఈ ఎండాకాలంలో జంతువుల దేహం పై ఘోమర్లు (టిక్స్) పెరిగి వాటిని ఇబ్బంది పెట్టే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు. వీటి ద్వారా టిక్ ఫీవర్ వచ్చే అవకాశం చాలా ఎక్కువ అని స్పష్టం చేశారు. కనుక డాక్టర్ సలహాలతో వాటిని కంట్రోల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి జాగ్రత్తలు తీసుకుంటే తమకిష్టమైన పెంపుడు జంతువులను వేసవి తాపము నుంచి సులభంగా కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికలను పురస్క రిం చుకుని నాంపల్లి నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో విజయ నగర్‌కాలనీ డివి జన్‌లో పార్టీ సీనియర్ నేత సి. సంజయ్ ఆధ్వర్యంలో బి.ఆర్. ఎస్. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌కు మద్దతుగా డివిజన్‌లోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి కరపత్రాలను అందజేసి,లోక్ సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి,పద్మారావు గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ సీనియర్ నేతలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, మహిళ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .

## పదవ తరగతి పరీక్షల్లో 9.8 జి.పి.ఏ.ను సాధించిన నారాయణమ్మ హైస్కూల్ విద్యార్థి ఎం.కె.నూరైజ్ ఫైజాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమెహిదీపట్నం అంబ థియేటర్ సమీపంలోగల నారాయణమ్మ హైస్కూల్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఎం.కె.నూరైజ్ ఫైజాన్ 9.8.జి.పి.ఏ.సాధించి సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. సుబ్బారెడ్డి,ప్రిన్సిపాల్ శ్యామలా దేవి,స్కూల్ ఇన్‌ఛార్జీ సంజీవరావులు ప్రత్యేకంగా 9.8.జి.పి.ఏ.సాధించిన ఎం.కె. నూరైజ్ ఫైజాన్‌ను పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయి తినిపించి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10.0 గ్రేడ్ జి.పి.ఏ.లో ఐదుగురు,9.8 గ్రేడ్‌లో 9 మంది,9.7 గ్రేడ్‌లో 11 మంది,9.5 గ్రేడ్‌లో 13 మంది,9.3 గ్రేడ్‌లో 5గురు మంది,9.2 గ్రేడ్‌లో 7గురు మంది, 9.0 గ్రేడ్‌లో 6గురు మంది విద్యార్థిని,విద్యార్థులు తమ సత్తాను చాటిచెప్పారని వారు చెప్పారు. 9 గ్రేడ్ జి.పి.ఏ. ఆపైగల విద్యార్థుల్లో 56 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటిచెప్పారని వారు పేర్కొన్నారు. తమ పాఠశాలనుంచి పదవ తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన నాగార్జున విద్యార్థులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో నాగార్జున విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మరో సారి తమ సత్తా చాటుకున్నారని విద్యా సంస్థల అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్ తెలిపారు. జి.పి.ఎ 10కి 10 పాయింట్లు 50 మంది విద్యార్థులు, 9.8 పాయింట్లు 72 మంది, 9.7 పాయింట్లు 73 మంది, 9.5 పాయింట్లు 71 మంది, 9.0 పాయింట్లకు మించి 458 మంది విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు. వనస్థలిపురం లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డీన్ రాజశేఖర్ మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా నాగార్జునలో క్రమ శిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఆధ్యాపక బృందం, విశాలమైన తరగతి గదులు, విద్యార్థుల మానసిక, శారీరక ధృఢత్వానికి కావాల్సిన ప్లే గ్రౌండ్ లు అందుబాటులో ఉంచి విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా నాగార్జునలో విద్యా బోధన సాగుతుందని ఆయన వివరించారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ పి.ఓ.లు,ఏ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.ఓ. హేమంత్ కేశవ్ పాటిల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోగల నాంపల్లి నియోజకవర్గంకు చెందిన పి.ఓ.లు,ఏ.పి.ఓ.లకు మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యు.లో రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల్లో తమకు కేటాయించిన నియోజకవర్గంలోగల పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించవల్సిన విధుల గురించి ఆర్.ఓ. హేమంత్ కేశవ్ పాటిల్ ప్రత్యేకంగా తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ. ఎస్.డి.సి. బి. లావణ్య,ఏ.ఆర్.ఓ.ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి,నాంపల్లి సర్కిల్ డి.సి.ఏ.ఆర్.ఓ. నాగేశ్వర్ తదితరులు ఎన్నికల అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన రచ్చ చక్రధర్



నిజాంపేట, మేజర్ న్యూస్: నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ భారతీయ జనతా పార్టీలో చేరారు.నిజాంపేట్ లో జరిగిన రోడ్ షోలో మల్లారెడ్డి అధ్యక్షతన ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో కిషన్ రెడ్డి సమక్షంలో జేపీ నడ్డా చేతుల మీదుగా బి.జె.పి కండువా కప్పుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ చేరారు.

# పది ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30 )రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని ఐదు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 81 మంది విద్యార్థులకు గాను 75 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 113 మంది విద్యార్థులకు గాను 106 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ బస్టాండ్ ఉన్నత పాఠశాలలో 9 మంది విద్యార్థులకు గాను 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 44 మంది విద్యార్థులకు గాను 43 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆకుతోటపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 మందికి గాని 20 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమనగల్లు ఎంఈఓ సర్దార్ నాయక్ తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బి. చరణ్ 9.8, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో టి. సింధు, సానియా 9.3, ఆమనగల్లు బస్టాండ్ పాఠశాలలో దివ్య 8.5, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సిహెచ్ అశ్విని 9.2, జిల్లా పరిషత్ ఆకుతోటపల్లిలో చైతన్య కుమార్ 9.3 జిపిఏ సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ సర్దార్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన యాదయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై నిన్న రాత్రి తుది శ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి యాదయ్య భౌతికాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి , నీలం సంతోష్ లతో కలిసి అంత్యక్రియలకు ఆర్థికస్థాయాన్ని అందించారు.

## పది ఫలితాలలో సత్తాచాటిన నోబుల్ హైస్కూల్

### ★విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ బైరు కొండల్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 30): తెలంగాణలో మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నోబుల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ బైరు కొండల్‌రెడ్డి అభినందించారు. 68 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 65 మంది 96 శాతం ఉత్తీర్ణత సాధించరన్నారు. ప్రథమ స్థానంలో అండెకార్ అక్షిత 9.8 జీపీఏ, నిమ్మరాజుల శ్రవంతి 9.8 జీపీఏ, మానుక దీక్షిత 9.8 జీపీఏ, ద్వితీయ స్థానంలో చందన 9.7 జీపీఏ,కొప్పు వర్షిత 9.7 జీపీఏ, తీతృయ స్థానంలో సంక శరణ్య 9.5 జీపీఏ, కుమ్మరి హర్షవర్ధన్ 9.5 జీపీఏ, గోరికంటి మానస 9.5 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ కొండల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రామచంద్రయాదవ్‌పై దాడి హేయమైన చర్య

● కుట్ర పూర్వకంగానే రామచంద్రపై దాడి ● ప్రేక్షక పాత్ర వహించిన పోలీసులు

● బి.సి.వై పార్టీకి ప్రజా పార్టీ పూర్తి మద్దతు ● ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్‌లో రామచంద్ర యాదవ్ పేరు వింటేనే అగ్ర వర్ణ పార్టీల నాయకులకు వనుకు పుడుతుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన చేయకుండా దొరల పాలన చేస్తున్నాడని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా సుదుములో బి.సి.వై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ వాహనాలపై వైసిపి కార్యకర్తలు చేసిన దాడిని ప్రజా పార్టీ ఖండిస్తుందని, ప్రజా స్వామ్య వాదులు ఈ దాడిని ఖండించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుట్ర పూర్వకంగానే రామచంద్ర యాదవ్ వాహనాలపై దాడి చేయించారని ఆయన ఆరోపించారు. పోలీస్ స్టేషన్ ఎదురుగానే పార్టీ వాహనాలపై వైసిపి కార్యకర్తలు దాడి చేయడం చూస్తుంటే ప్రభుత్వమే దగ్గరుండి చేయించిందన్నారు. ప్రజా స్వామ్య బద్దంగా పని చేస్తున్న రామచంద్రయాదవ్ వాహనాలకు వైసిపి కార్యకర్తలు రాళ్లతో దాడి జరుగుతున్నా కూడా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దురదృష్టకరమన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అగ్రవర్ణ పార్టీలకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఓటు ద్వారా తగిన బుద్ది చెప్పాలని అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎపిలో బిసివై పార్టీకి ప్రజా పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతుందని, ఎపి ప్రజలందరు బిసివై పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా అజయ్‌కమార్ యాదవ్ కోరారు.

# గుండెలనిండా గులాబీ పార్టీ... నివేదితమ్మకు అండగా జనం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 150 వ డివిజన్లో బీఆర్ఎస్ ప్రచారం ధూంధాంగా సాగింది. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న అంబేద్కర్ నగర్లో ఇంటింటికి తిరిగి క్యాంపెయిన్ చేశారు. మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బీఆర్ఎస్ కే మద్దతు పలకాలని నివేదిత కోరారు. కాంగ్రెస్ పాలనలో నిరుపేదలను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో హడావుడి చేయడం తప్ప వాటి అమలుపై దృ్యష్టి పెట్టడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీలతో ఇలాంటి లాభం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం రాజీ లేకుండా పోరాటం చేసే సత్తా గులాబీ పార్టీకే ఉందని తేల్చిచెప్పారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృ్యద్ధి పనులు ఇప్పటికీ ప్రజల ముందున్నాయన్నారు. అభివృ్యద్ధి తమ నినాదం అని.... కాబట్టి ఈసారి ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నివేదిత అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రచారానికి జనమంతా జేజేలు పలికారు. శాలువాలు, పూలమాలలతో నివేదితను సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. గులాబీ పార్టీ వెన్నంటి ఉంటామని, నివేదితను గెలిపించుకుంటామని ప్రతిన బూనారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు ఆకుల హరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తో పాటు సీనియర్ నాయకులు నరసింహ ముదిరాజ్, దాసరి కర్ణ కుమార్, సృాఎజన్, వినయ్, నారాయణ, రాము, జోడి బ్రదర్స్, మహిళా నాయకులు అనిత, సువర్ణ, మాధురి, భవాని తదితరులు పాల్గొన్నారు....

# ఎన్నికల్లో పి.ఓ.లు,ఏ.పి.ఓ.ల పాత్ర ఎంతో కీలకమైనది-ఆర్.ఓ.అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్,అసిస్టెంట్ పిసైడింగ్ అధికారుల పాౖత ఎంతో కీలకమైనదని,ఈ.వి.ఎం. మెషిన్‌లను సరిగ్గా నిర్వహణ చేయాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం మలక్‌పేట్‌లోని ముంతాజ్ డిగ్రీ అండ్ పి.జి. ఇంజనీరింగ్ కళాశాలలో,కోఠిలోని ఉస్మానియా ప్రభుత్వ మహిళా యూనివర్సిటీలో నిర్వహించిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పి.ఓ.,ఏ.పి.ఓ.లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భఃగా ఆయన మాట్లాడుతూ ఏన్నికల నిర్వహణలో పి.ఓ..,ఏ.పి.ఓ.లు,ఓ.పి.ఓ.ల పాౖత్ర ఎంతో కీలకమని ఆయన చెప్పారు. భారత ఏన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు,పోలింగ్ ముందు రోజు ఏన్నికల ప్రౖక్రియపే పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఈ.వి.ఎం.మెహిన్‌లను సరిగ్గా నిర్వహణ,మాక్ పోల్ ,పి.ఓ. డైరీ, 7ఏ,7సి,బుక్‌లెట్‌లను సరిగ్గా నింపి ఏన్నికలను విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలు పెట్టాలని, రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్స్ రాకుంటే 15 నిమిషాలు చూసి వేచి చూసి కచ్చితంగా ఉదయం 5.45 గంటలకు మాక్ పోలింగ్‌ను ప్రారంభించాలని ఏలాంటి తప్పులు లేకుండా ఏన్నికల



నిర్వహణను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్.ఎం.లు,పి.ఓ.లు,ఏ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# కె.వి.ఆర్ వెంటే చేవెళ్ల ప్రజలు - కొండా సంగీతా రెడ్డి

హైదరాబాద్, 30 ఏప్రిల్ 2024: చేవెళ్ల ప్రజానీకం అంత బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే నిలిచారని ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని చేవెళ్ల నియోజకవర్గంలోని ధర్మసాగర్, పెద్ద మంగళారం ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి పట్ల ప్రజల్లో సానుకూల వాతావరణం కనిపిస్తుంది అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్ లో కులమతాలకు అతీతంగా ప్రజలంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో చేవెళ్లలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అభివృ్యద్ధి, సంక్షేమం పథకాలు అమలు కాలేదని కొండా సంగీతా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు సాయి శక్తులకు కృాఎషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. పెద్ద మంగళారం గ్రామంలో ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేయాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంకల్పించారని ఆయన ఎంపీగా ఎన్నిక కాగానే ఇందుకు సంబంధించిన కార్యాచరణ ముందుకు సాగుతుందని సంగీతా రెడ్డి చెప్పారు.



స్థానికంగా ఉన్న ఇండ్లు, పెన్షన్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని అర్హులందరికీ వాటిని అందించేందుకు కృాఎషి చేస్తామని ఆమె తెలిపారు. ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గంకు చెందిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..ఈసీఐఎల్ బ్రాంచ్ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థిని ఖ్యాతీస్ ఫౌండేషన్ అంబాసిడర్ ఖ్యాతీ తోట పదవ తరగతిలో 9.7 మార్క్కులు సాధించడంతో పాఠశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ పద్మశ్రీ మంగళవారం ఖ్యాతీ తోటకు పూల మొక్కను అందజేసి విద్యార్థుల మధ్యన అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగితే తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చినట్లవుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రచార హెూరు



బీ రాంగనగర్, గాంధీనగర్,కవాడిగూడ, బాగ్‌లింగంపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం ,పాదయాత్ర జోరుగా సాగుతుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఎండవేడిమి తగ్గాక కార్యకర్తలతో కలసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజయసింహా, రాంనగర్ మాజీ కార్పరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ఈ ప్రచారంలో పాల్గొంటున్నారు. మాస్‌లీడర్, ప్రజానేత టి.పద్మారావు గౌడ్ గె లుపు తథ్యమని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ముస్తాబాకి జీపీఏ 10/10



శత శాతం ఫలితాల్లో వేంకటగిరి శ్రీసాయిరాం స్కూల్లో శత శాతం ఫలితాలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసుఫ్ గూడా డివిజన్ వేంకటగిరి శ్రీసాయిరాం స్కూల్ మంగళవారం విడుదలైన పది ఫలితాల్లో శత శాతం ఫలితాలు సాధించాయి. స్కూల్ లో చదువుతున్న ముస్తాబా కి జీపీఏ 10/10 రావడమే కాకుండా 33 మంది జీపీఏ 9 పైనే ర్యాంక్ సాధించారు.

# 'మే' పరిమళం



ప్రకృతి తన నియమాలను ఖచ్చితంగా పాటిస్తుంది. 'మే' నెలలోనే పూచే 'మే ఫ్లవర్' వారం ముందుగానే పూచి అబ్బురపరచింది. తులసీ రాంచందర్‌గౌడ్ పెరట్లో పూచిన ఫ్లవర్ అబ్బురపరుస్తుంది. కుమ్మరబస్తీ లో 'మే' పరిమళం ఇది! **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



సాహితీ సమ్మేళనం : తెలుగు విశ్వవిద్యాలయం మాతృవందనం–లో భీమన్న సాహితీనిధి వ్యవస్థాపకురాలు హైమవతి భీమన్న పాల్గొన్నారు. ఇంగ్లీషు అనువాదకుడు,సాహితీవేత్త దామోదరాచారి పాల్గొన్నారు. హైమవతి భీమన్న చేస్తున్న కళాసేవను , తన సాహితీప్రతిభను,కృషిని ఈ సందర్భంగా దామోదరాచారి వివరించారు. ఇంగ్లీషు లిటరేచర్‌లో ప్రపంచస్థాయి ప్రతిభను కనబర్చడంలో తనకు గుర్తింపు వస్తుందని దామోదరాచారి వివరించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్

## పదిలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**–10జీపీఏ సాధించిన ఇద్దరు విద్యార్థులు –97ఉత్తీర్ణత శాతం సాధించిన మోడల్ స్కూల్**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30) :



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పది ఫలితాలో ఇద్దరు 10/10 జీపీఏ,సి. సాయిగాయత్రి, ఎస్. హర్షిత 9.8, ఎం.మధువర్ధన్, కె.శ్రీవాణి. కె.భార్గవి 9.7, ఎం.స్వాతి, పి.శ్రీజ, ఏ.అతియా 9.5జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ టేనావతి తెలిపారు. 100 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 97మంది ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత 97శాతం వచ్చిందని తెలిపారు. 10జీపీ సాధించిన టి.సాయిమనోజ్ఞా, వి.జ్యోతిస్నాలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులు మరింత కష్టపడి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందించారు. సత్యసాయి పాఠశాలలో....2023–24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఫలితాలో శ్రీసత్యసాయి గ్రామర్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు విజయ దుందుంబి మ్రోగించారు. పాఠశాలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. సి.సిద్దార్ధరెడ్డి 10జీపీఏ,హర్శిత, మేఘన, హర్షవర్ధన్ 9.8 జీపీఏ, అశ్విని, కిరణ్, కుమార్‌లు 9.7జీపీఏ సాధించారన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.



'కళా'ప్రచారంః లోక్‌సభ ఎన్నికల్లో కళాకారులతో రద్దీప్రాంతాల్లో కూడల్లో వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. గురుద్వార్ సికింద్రాబాద్ వద్ద కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రచారం లో కన్పించిన దృశ్యంః ముషీరాబాద్,మేజర్‌న్యూస్



కామధేను పురస్కారాల ప్రదానం : వంశీ ఉగాది కామధేను పురస్కారాలను రవీంద్రభారతిలో ప్రదానం చేసారు. వివిధ విభాగాల వారికి ఈ పురస్కారాలను ప్రదానం చేసారు. తిరుమలబ్యాంక్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసింది.అవధాని మాడుగుల నాగఫణి శర్మ, సినీనటుడు మురళీమోహన్,సినీనటుడు సుమన్, కోటశ్రీనివాసరావు సినీనటుడు, వంశీరామరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## పేదింటి నిర్మాణానికి రాధాకృష్ణ చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ చేయూత

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 30): కడ్తాల్ మండల కేంద్రంలోని రెండవ వార్డుకు చెందిన మంగళపల్లి మహేష్ ఇంటి నిర్మాణానికి ర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుసుకున్న కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ తన కుమారుడి పేరిట ఏర్పాటుచేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద కుటుంబానికి చేయూతనందించేందుకు ముందుకువచ్చారు. ఈమేరకు మంగళవారం మహేష్ ఇంటి నిర్మాణానికి కావలిసిన 30 సిమెంట్ బస్తాలను రాధా కృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని నిరుపేద కుటుంబాలకు తమ ట్రస్ట్ నుండి ఎల్లవేళలా మా సేవలు అందిస్తామని తెలిపారు. రాబోవు రోజుల్లో ట్రస్ట్ సేవలను మరింత విస్తృతంగావంచి ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు కొప్పు కృష్ణ , నాయకులు బాలకృష్ణ, పవన్, నరేష్ యాదవ్ ,కంబాల పల్లి అంజి, సురేష్, మహేష్ , రాజశేఖర్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్..

మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో అద్భుతంగా మార్కులు సాధించిన విధ్యార్థులకు మణికొండ మున్సిపల్ నాయకులు రామక్రిష్ణారెడ్డి, తలారి మల్లేష్, శ్రీరాములు విద్యార్థులను సన్మానించి, ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కి అలాగే ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రమసౌందర్యం :వేసవితాపాన్ని తగ్గించుకునేందుకు చెరుకురసం, ఇతర కూల్‌డ్రింక్స్ కోసం ఐసు తప్పనిసరి. ఈ బిజీ నగరంలో మహిళలు సైతం చిరుసంపాదనలో మండే ఎండలో సైతం చెమటోడుస్తున్నారు. మేజర్‌న్యూస్ కెమెరాకు లక్డీకపూల్‌ల్లో చిక్కిన చిత్రం ఇది. ఓ మహిల ఆటోలో ఐసను తరలిస్తూ విస్మయపరిచింది.ఇది కదా శ్రమ సౌందర్యం...!–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్





మాతృవందనం : తెలుగు విశ్వవిద్యాలయంలో 'మాతృవందనం' శీర్షికతో సీనియర్ వుమెన్ రైటర్స్‌ను సత్కరించారు .తెలుగు విశ్వవిద్యాలయం తో కలసి సీతాస్ చారిటీస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. భీమన్నసాహితీనిధి వ్యవస్థాపకురాలు హైమవతి భీమన్న పాల్గొన్నారు. వీసీ తంగెడ కిషన్‌రావు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఐనంపూడి శ్రీలక్ష్మి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.సి.భవానిదేవి, విశ్వైక, యశోద, రమాదేవి కులకర్ణి తదితరులు పాల్గొన్నారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## అబ్బురపరిచిన శ్రీసాయిరాం స్కూల్ ఫలితాలు

**-11 మంది విద్యార్థులకు జీపీ ఏ 10/10 -154 మంది విద్యార్థులకు జీపీఏ 9 పైనే -స్కూల్ యాజమాన్యం, సిబ్బందిని అభినందించిన విద్యార్థుల తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణ ద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించుటకు ప్రధాన కారణం - శ్రీ సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వెంకటేశ్వరరావు**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: క్రమశిక్షణకు, ఉత్తమ విద్యకు మారుపేరైన శ్రీసాయిరాం గ్రూప్ అఫ్ స్కూల్స్ మంగళవారం విడుదలైన పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. శ్రీసాయిరాం స్కూల్ విద్యార్థులకు 11 మంది కు జీపీ ఏ 10/10 రావడమే కాకుండా 16 మంది కి జీపీఏ 9.8, 22 మంది కి జీపీఏ 9.7, 24 మంది కి జీపీఏ 9.5, 23 మంది కి జీపీఏ 9.3, 16 మంది కి జీపీఏ 9.2, 31 మంది కి జీపీఏ 9 పాయింట్లు మొత్తం 154 మంది జీపీఏ 9 లోపు ర్యాంక్ సాధించడం పై స్కూల్ కరస్పాండెంట్స్ నల్లపాటి వెంకటేశ్వరరావు , నల్లపాటి రాజేశ్వరి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకృాఎష్ణ నగర్ బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీ సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా అన్ని బ్రాంచ్లలో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణ, ప్రతినెల 10వ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహించటం, ఉపాధ్యాయుల కృాఎషి, పట్టుదల ఉత్తమ ఫలితాలు సాధించుటకు ప్రధాన కారణం అని చైర్మన్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులను అభినందించారు. మొదటగా ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి టపాసులు కాల్చి వేడుక చేసుకున్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కూడ పాల్గొని స్కూల్ సిబ్బంది ని అభినందించారు. పిల్లలకు అర్ధమయ్యేరీతిలో ఒత్తిడి లేని చదువు తోనే తమ పిల్లలకు ఉత్తమ ఫలితాలు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటి రద్దుచేసి రైతులకు ఇస్తామన్న భూములేవి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 30): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్మాసిటి రద్దు చేసి, రైతులకు తిరిగిభూములు ఇస్తామన్న మాటలు నీటి మూటలేనా అని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ సురసాని సురేందర్‌రెడ్డిలు ప్రశ్నించారు. మంగళవారం కందుకూరు మండలం ముచ్చర్ల,ఉట్లపల్లి, సాయిరెడ్డి గూడ గ్రామాలలో చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని గెలుపును కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అన్నారు.

## అమరావతి విద్యా సంస్థల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్:

## హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి-ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికలు సాఫీగా,ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందిగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా,సాఫీగా,పారదర్శకంగా జరిపేందుకు పెద్ద పార్టీలు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టి, బాధ్యతగా ఓటింగ్లో పాల్గొనాలని, యువ ఓటర్లు తప్పకుండా ఓటు వేయడమేగాక తమ కుటుంబ సభ్యులుకూడ ఓటు వేసేలా తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సుగల యువ ఓటర్లు 36,723 మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 22,17,094 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 11,25,310 మంది పురుషులు,10,91,587 మంది మహిళలు,107 మంది ట్రాన్స్జెండర్లు ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి మొత్తం 57 మంది నామినేషన్లు వేయగా, అందులో స్క్రూటీనిలో 19 మంది నామినేషన్లు రిజెక్టు అయ్యావని, మరో 8 మంది విత్ డ్రా చేసుకోగా, చివరికి ఎన్నికల బరిలో కేవలం 30 మంది అభ్యర్థులు నిలిచారని ఆయన చెప్పారు. కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం వారికి ఎన్నికల గుర్తులను కేటాయించడం జరిగిందని, హైదరాబాద్ నియోజకవర్గంలో 1944 పోలింగ్ కేంద్రాలు, 807 పోలింగ్ లొకేషన్లు ఉన్నాయని ఆయన చెప్పారు. 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లకోసం హోమ్ ఓటింగ్కు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇంటిలోనే అందుబాటుల ఉండాలని,పోస్టల్ బ్యాలెట్, ఈ.వి.ఎం. బ్యాలెట్ పేపర్స్ ప్రింటింగ్ అవుతున్నాయని ఆయన తెలిపారు. ఎఫ్.ఎస్.టి.వి. ఎస్.టి. వివిటి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎం.సి.సి.,,ఎస్.ఎస్.టి. ఏప్రిల్,18నుంచి పని చేస్తున్నాయని,7అసెంబ్లీ సెగ్మెంట్లకోసం 203 సెక్టోరల్ ఆఫీసర్స్ను నియమించడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మోడల్ పోలింగ్ కేంద్రాలనుకూడ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత,ఎలక్షన్ తహసిల్దార్ జహురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ పి.ఓ.లు,ఏ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.ఓ. హేమంత్ కేశవ్ పాటిల్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోగల నాంపల్లి నియోజకవర్గంకు చెందిన పి.ఓ.లు,ఏ.పి.ఓ.లకు మంగళవారం మాసబ్ట్యాంక్లోని జె.ఎన్.ఏ.ఎఫ్.ఎ.యు.లో రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల్లో తమకు కేటాయించిన నియోజకవర్గంలోగల పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించవల్సిన విధుల గురించి ఆర్.ఓ. హేమంత్ కేశవ్ పాటిల్ ప్రత్యేంకగా తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ. ఎస్.డి.సి. బి. లావణ్య,ఏ.ఆర్.ఓ.ఆసిఫ్నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,నాంపల్లి సర్కిల్ డి.సి.ఏ.ఆర్.ఓ. నాగేశ్వర్ తదితరులు ఎన్నికల అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు-ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః లోక్సభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య,పలీస్ అబ్జర్వర్ శశాంక్ ఆనంద్, డి.ఆర్.ఓ. వెంకటాచారిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి,జనరల్ ప్రతినిధి పి.ఐ.శ్రీవిద్య,పోలీస్ ప్రతినిధి శశాంక్ ఆనంద్లు మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు,అభ్యర్థులు సహకరించాలని, ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, అభ్యర్థులు క్రిమినల అంటెసిడెంట్ (క్రిమినల్ కేసుల ) వివరాలను దిన పత్రికలు,టి.వి.లలో ప్రచురించాలని, ఎన్నికలు సంబంధించిన అనుమతులు 48 గంటల ముందే సువిధ ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాలను అందించాలని,పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్, షెడ్,షామియానాలను ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ద్వారా ఎన్నికల ఫిర్యాదులు చేయవచ్చని,రాజకీయ పార్టీలు తమ పోలింగ్ ఏజంట్లను నియమించుకోవాలని రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి,జనరల్ ప్రతినిధి పి.ఐ.శ్రీవిద్య,పోలీస్ ప్రతినిధి శశాంక్ ఆనంద్లు కోరారు.

## 'డా.బీఆర్ అంబేద్కర్ ఎక్స్లెన్సీ అవార్డ్సు' ప్రదానం..



మెగాసిటీ నవకళావేదిక,మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'డా.బీఆర్ అంబేద్కర్ ఎక్స్లెన్సీ అవార్డ్సు 2024'-రవీంద్రభారతిలో ప్రదానం చేసారు.తెలంగాణబీసీ కమిషన్ ఛైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్రావు,హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ జీ.శ్యాంప్రసాద్,సరస్వతీ పుత్రుడు దైవ జ్ఞశర్మ,డీఎల్పాండు, .ప్రొ.డీకే రెడ్డి, కంజర్ల ఈశ్వరాచారి అతిథులుగా పాల్గొన్నారు. అంకెనపల్లి మల్లికార్జున్రావు వ్యవస్థాపకులున, ఆర్గనైజర్ సెక్రటరీలు-రాఘువ, సాయినాథ్, ఆర్.సాయికుమార్లు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. 15మంది ప్రతిభావంతులకు పురస్కారాలను ప్రదానం చేసారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**

## పదవ తరగతిలో విజయ దుందుభిని మ్రోగించిన న్యూజెన్ స్కూల్ ఆఫ్ ఎక్స్లెన్స్ విద్యార్థులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పదవ తరగతి పరీక్షలో గుడిమల్కాపూర్ -శారదానగర్ చౌరస్తాలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన న్యూజెన్ స్కూల్ ఆఫ్ ఎక్స్లెన్స్ విద్యార్థిని,విద్యార్థులు తమ సత్తాను చాటి సరికొత్త రికార్డులను సృష్టించారు. పదవ తరగతిలో ఉత్తమ గ్రేడ్ను సాధించి,తమ సత్తాను మరోసారి చాటిచెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం పాఠశాలలో పాఠశాల ఛైర్మన్ కాపురి రవికుమార్,కరస్పాండెంట్ కె. శ్వేతలు ప్రత్యేకంగా పదవ తరగతి పరీక్షలో జి.పి.ఏ. 10/10 గ్రేడ్ను సాధించిన ఏక్తా సింగ్,ఇన్శా నూర్,త్రివర్ణ,స్లేష,టీనాతోపాటు ఇతర విద్యార్థిని,విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కె. రవికుమార్,కె.శ్వేతలు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి ఏటా పదవ తరగతి పరీక్షల్లో తమ సత్తాను చాటిచెప్పి,ఫలితాల్లో సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నారని వారు చెప్పారు.



ఉత్తమ బోధనకు,శిక్షణకు,క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన తమ పాఠశాల ఎప్పటికి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఎప్పటికి ముందుంటుందని వారు పేర్కొన్నారు.

## మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా కార్వాన్ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా మంగళవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ నియోజకవర్గంలోని జియాగూడ పటేల్ హోటల్ చౌరస్తా, ఆషూర్ ఖానా,పంచ్భాయ్ అలావ్,రసూల్ ఈ గుల్షన్,షర్ఫీ చమన్,మెయిన్ రోడ్లు బస్తీల్లో కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ ఎం. స్వామి యాదవ్తోకల్సి పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించి, కార్వాన్ నియోజకవర్గంలో వందలాది కోట్ల అభివృద్ధి పనులన్ని ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ చొరవ వల్లనే అది సాధ్యం అయిందని, అందుకు ఈసారికూడ మజ్లీస్ పార్టీకే ఓటువేసి మరోసారి అసదుద్దీన్ ఓవైసీని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.

# వార్డ్ 3లో ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 3వ వార్డులోని బొలంరాయి అంబేద్కర్ నగర్ లో ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ సభ్యురాలు అనితా ప్రభాకర్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి దీవెనతో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నివేదిత ఆకాంక్షించారు. విట్టు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకను నిర్వహించారు. ఈ వేడుకలో సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ ఛైర్మన్ రాజుసింగ్, కిషన్, సూరజ్ తో పాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

